నేటి కందం- నేటికి అందం

వజ్రి సహోదరు కృపతో
వజ్రాకరమైనయట్టి పావన తలమా
ఇజ్రాయిలుకు స్వతంత్రత
వజ్రశరీరులు బడసిరి పటుతర కృషితోన్ !!

(14-5-1948 ఇజ్రాయిల్ స్వాతంత్ర్య దినోత్సవం)

-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

కారణాలు ఏవైనా
కాదు యుద్ధం క్షంతవ్యం
వినాశమే ఎప్పుడైనా
విశ్వ శాంతి భవితవ్యం
అణు అస్త్ర ప్రయోగంతో
అంతా బుగ్గే సకల సృష్టి
అంతాన్ని కోరుకొనుడు
అంతా మూర్ఖ భావ దృష్టి

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ బుధవారం 14-5-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ● Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:224 పేజీలు:6 వెల: రూ.1/-


## ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహా



సంగారెడ్డి, మే 13 : స్థానిక ప్రభుత్వ అతిథిగృహం, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు సిగ్నల్స్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు తొలగి రవాణా వ్యవస్థను మెరుగుపర్చాలని ఎస్పీ ఆధ్వర్యంలో సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ రద్దీని అధిగమించి ప్రజలు, వాహనదారులకు సురక్షిత ప్రయాణం కోసం పట్టణంలోని ప్రభుత్వ ఐబీ నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా ప్రధానకూడళ్లలో ఆధునిక సాంకేతికతతో ట్రాఫిక్ సిగ్నల్లను ఏర్పాటు చేశామన్నారు.

వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినా, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలు చేస్తే జరిమానా విధిస్తామన్నారు. కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి, కలెక్టర్ వల్లూరి క్రాంతి, డీఎస్పీ సత్తయ్యగౌడ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుమన్, పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్‌తో పోలీసు అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాల ఏర్పాటు

### -రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై సీఎస్ ఉన్నతస్థాయి సమీక్ష



హైదరాబాద్, మే 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు తగు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఎ. వర్షిణి, సెర్ఫ్ సిఇఒ దివ్య, బీసి వెల్ఫేర్ సెక్రెటరీ ఇ.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు వరం రాజీవ్ యువ వికాసం పథకం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఇల్లెందు, మే 13 : రాష్ట్రంలోని నిరుద్యోగులకు వరం రాజీవ్ యువ వికాస పథకం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బ్యాంక్ క్రెడిట్ స్కోరింగ్‌తో సంబంధం లేకుండా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు.

అలాగే ఇల్లెందు నియోజకవర్గానికి సీతారామ నీళ్లు వచ్చేలా కృషి చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి రైతు రుణమాఫీ 2 లక్షల లోపు మాత్రమే జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ పొద్దెం వీరయ్య, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, సింగరేణి సీఎండీ బలరాం, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీఓ రాహుల్, డీఆర్‌డీఏ విద్యా చందన, విద్యుత్ శాఖ అధికారులు, నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మే 31 వరకు ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు పొడిగింపు

హైదరాబాద్ మే 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: లేఅవుట్ రెగ్యులరైజేషన్ సీమ్ (ఒఖీూ) ఫీజుపై ఇస్తున్న 25 శాతం రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 3వ తేదీతో ముగిసిన గడువును మే 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రకటించిన ప్రభుత్వం.. ఎల్ఆర్ఎస్‌పై రాయితీ గడువును తొలుత మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆ తర్వాత దాన్ని ఏప్రిల్ 30 వరకు, ఆ తర్వాత మే 3 వరకు పొడిగించింది. తాజాగా మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది.సాంకేతిక సమస్యలు తలెత్తడం, ప్రజల నుంచి స్పందన లేకపోవడం తదితర కారణాలు పథకం అమలుకు అడ్డంకిగా మారిన నేపథ్యంలో రాయితీ గడువును మళ్లీ మళ్లీ పొడిగిస్తున్నట్టు తెలిసింది. 2020లో ప్రారంభమైన లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కింద 25.67 లక్షల దరఖాస్తులొచ్చాయి. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారిలో 40 శాతం మందికి అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

## ఇక పాక్‌కు నిద్రలేని రాత్రులే.. ఉగ్రవాదం అంటే క్షణాలలో ఖతం చేస్తాం - ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, మే 13:మన సోదరులు, కూతుళ్ల సింధూరాన్ని తుడిచేస్తే.. ఉగ్రవాదుల ఇళ్లల్లోకి దూరి మరీ చంపివేశామని, వారిని పెంచి పోషిస్తున్న దేశానికి వెన్నులో వణకు పుట్టించామన్నారు ప్రధాని మోదీ ., భారత సైన్యం ఎదురుగా నిలిచి పోరాడిందని అన్నారు. సైన్యం ఉగ్రవాదుల స్థావరాలను మట్టిలో కలిపేసిందన్నారు. ఉగ్రవాద స్థావరాలతో పాటు 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని, భారతదేశంలోని సామాన్యుల జోలికి వచ్చినవారికి వినాశనమేనని అన్నారు. మన డ్రోన్లు, క్షిపణులను తలచుకుంటే పాక్‌కు నిద్రపట్టదన్నారు.

పాకిస్థాన్ ధ్వంసం చేశామని ఫేక్ ప్రచారం చేసుకుంటున్న ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను నేడు మోడీ సందర్శించారు. అక్కడి సైనికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత సైనికులను మోదీ అభినందించారు. అలాగే ఆపరేషన్ సింధూర్ గురించి ముచ్చటించారు. అనంతరం పాక్ డ్రోన్లను, మిస్సైల్స్ ను గాలిలోనే కుప్పకూల్చిన అక్కడ మోహరించి ఉన్న ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు నిలబడి సెల్యూట్ చేశారు మోదీ. ఈ చర్య ద్వారా, పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు.

అనంతరం సైనికులనుద్దేశించి ప్రసంగిస్తూ, నేటి నుంచి పదేళ్ల తర్వాత భారత పరాక్రమం గుర్చి చర్చ వస్తే.. మీ అందరి గురించే చర్చించాల్సి ఉంటుందని, భవిష్యత్తు తరానికి మీరంతా సరికొత్త ప్రేరణగా నిలిచారని సైన్యాన్ని కొనియాడారు. ఈ వేదిక మీద నుంచి త్రివిధ దళాలు, బీఎస్ఎఫ్‌కు సెల్యూట్ చేస్తున్నానని, మీ పరాక్రమం కారణంగా ఆపరేషన్ సింధూర్ గురించి యావత్ ప్రపంచం చర్చించుకుంటోందన్నారు. ఈ ఆపరేషన్‌లో భారత సమాజం మొత్తం మీ వెంట నిలిచిందని, భారతీయులందరి మీకోసం ప్రార్థన చేశారన్నారు.

భారతీయులందరికీ.. సైనిక బలగాలు, వారి కుటుంబాలపై కృతజ్ఞత ఉందన్నారు. భారతదేశం బుద్ధుడి నేల, అలాగే గురుగోవింద్ సింగ్ నేల కూడా అని వ్యాఖ్యానించారు. అణుబాంబు హెచ్చరికలను భారత సైన్యం చిత్తు చేసిందని, ఎక్కడైనా వినిపించేది ఒక్కటే భారత్ మాతాకి జై అని అన్నారు. మీరు చరిత్ర సృష్టించారు..మీ దర్శనం కోసం నేను వచ్చానని అన్నారు.

ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నానన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగుతోందని ఆయన తెలిపారు.

మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయు జయు ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు.

భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశామని ప్రధాని మోదీ తెలిపారు. మీరు గురిచూసిన కొట్టిన దెబ్బ శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు.

మన డ్రోన్లు, మిస్సైల్స్ పాక్ భూభాగంలోకి.. చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని తెలిపారు. ఇంకా చెప్పాలంటే.. పాక్ సైన్యానికి నిద్ర లేని పరిస్థితి సృష్టించామన్నారు. పాక్ భూభాగంలో ఏ స్థావరాన్ని అయినా గురి చూసి కొట్టగలమని నిరూపించామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మ విశ్వాసాన్ని కొత్త ప్రమాణాలు లిఖించిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఇక మన స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ ఎంతో ప్రయత్నించిందన్నారు. కానీ పాక్ విమానాలు, మిస్సైల్స్.. మన ముందు చిత్తైపోయాయన్నారు. భారత లక్ష్మణ రేఖ ఇప్పుడు ఎంతో సురక్షితమని పేర్కొన్నారు. మళ్లీ దాడి చేస్తే భారత్ గట్టిగా జవాబిస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని..భారత్ వేర్వేరుగా చూడదని ఆయన కుండ బద్దలు కొట్టారు.

కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. ఇదంతా ప్రొఫెషనల్ సామర్థ్యంతోనే సాధ్యమైందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోదీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందని ప్రధాని మోదీ చెప్పారు. అన్నింటిని కనిపెట్టి ప్రజలకు ఎటువంటి ప్రమాదం కలుగకుండా పాక్ సైనికి శిబిరాలపైనా, విమాన బేస్ క్యాంప్ లపై దాడి చేశామని తెలిపారు మోదీ..

## భారత్ కు ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్.. రష్యా నుంచి దిగుమతి

న్యూ ఢిల్లీ మే 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి దిగుమతి చేసుకోనుంది. ఇటీవల పాకిస్తాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్-400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అదనపు యూనిట్ల కోసం రష్యాను కోరింది. ఈ విషయాన్ని రక్షణ వర్గాలు వెల్లడించినట్లుగా ఇండియా టుడే తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్, పీవోకేలోని తొమ్మిది ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. అనంతరం పాకిస్తాన్ భారత్‌పై డ్రోన్లు, మిస్సైల్స్ దాడికి ప్రయత్నించింది.ఆ సమయంలో సరిహద్దుల్లో మోహరించిన ఎస్-400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. భారత్ విజ్ఞప్తికి రష్యా అంగీకారం తెలిపే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. రష్యాలో తయారు చేసిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత్‌లో 'సుదర్శన్ చక్ర'గా పిలుస్తూ వస్తున్నారు. ఎస్-400 ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్‌ని ధ్వంసం చేస్తుంది.ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటిని రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్-400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. ఈ మిస్సైల్ సిస్టమ్ కోసం భారత్ సుమారు రూ.35వేలకోట్లతో రష్యాతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటి వరకు ఐదు యూనిట్లు డెలివరీ తీసుకుంది.

## అమెరికా విధించిన సుంకాలకు ప్రతీకారంగా.. అమెరికా వస్తువులపై భారత్ సుంకాలు

న్యూ ఢిల్లీ మే 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భారత వస్తువులపై అమెరికా విధించిన సుంకాల కు ప్రతీకారంగా.. అమెరికా వస్తువులపై భారత్ సుంకాలు విధించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ కు తెలియజేసింది. భారత స్టీల్, అల్యూమినియంపై అమెరికా విధించిన సుంకాలకు ప్రతిగా భారత్ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రత్యేకమైన అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు వెల్లడించింది.అమెరికా ఇటీవల విధించిన టారిఫ్‌ల కారణంగా 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. అందుకే అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని భారత్ తప్పుపట్టింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. క్రూడ్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు దీనిపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది.ఇప్పుడు అమెరికా వస్తువులపై ప్రతీకార టారిఫ్‌లు విధిస్తామని ప్రపంచ వాణిజ్య సంస్థకు భారత్ తెలియజేయడం ఇరుదేశాల మధ్య వాణిజ్య ఘర్షణ పెరుగుతోందనడానికి సంకేతంగా చెప్పవచ్చు. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూఢిల్లీ-వాషింగ్టన్ అత్యంత సమీపానికి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించడం కోసం ఈ డీల్ ద్వారా భారత్ చాలా రాయితీలను ఆఫర్ చేసినట్లు సమాచారం.

## ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియా ..



హైదరాబాద్, మే 13:తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి గా సీనియర్ ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ సుల్తానియా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత నుంచి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా కె. రామకృష్ణారావు కొనసాగుతుండగా.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రిటైర్మెంట్ అయ్యారు.

ఆమె స్థానంలో కె. రామకృష్ణారావు సీఎస్‌గా నియమితులవడంతో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి స్థానం ఖాళీ అయ్యింది. దీనితో తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆ పదవిలోకి సందీప్ కుమార్ సుల్తానియాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. కాగా ఆర్థిక కార్యదర్శిగా నియమితులైన సందీప్ కుమార్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు..

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు.. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో హైఅలర్ట్

న్యూఢిల్లీ, మే 13:కోల్‌కతాలోని 'ది నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం లో హైఅలర్ట్ ప్రకటించారు. కోల్‌కతా నుంచి ముంబైకి వెళ్తున్న ఇండిగో విమానం లో పెట్టినట్టు ఆ విమానం టేకాఫ్ కావడానికి కొన్ని నిమిషాల ముందు ఓ గుర్తు తెలియని వ్యక్తి విమానాశ్రయ అధికారులకు ఫోన్ చేసి చెప్పాడు. దాంతో అధికారులు వెంటనే అప్రమత్తమై హైఅలర్ట్ ప్రకటించారు. ఇండిగో విమానంలోని ప్రయాణికులు, లగేజీని కిందికు దింపేశారు.

విమానాన్ని 'ఐసోలేషన్ బే' లోకి తీసుకెళ్లి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే ఆ విమానంలో అనుమానాస్పద వస్తువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా కోల్‌కతా విమానాశ్రయం నుంచి ఇండిగో విమానం మధ్యాహ్నం 1.30 గంటలకు బయల్దేరి సాయంత్రం 4.20 గంటలకు ముంబైకి చేరుకోవాల్సి ఉంది. మొత్తం 195 మంది చెక్‌ఇన్ అయిన తర్వాత బాంబు బెదిరింపు ఫోన్ కాల్ రావడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టారు.

ఎమర్జెన్సీ ప్రకటన చేసి ఎయిర్‌పోర్టు పరిసరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. బాంబు నిర్వీర్య బృందాలు, ఇతర రక్షణ బృందాలు ఎయిర్‌పోర్టులో అణువణువూ గాలించాయి. విమానాశ్రయం వద్ద సీఐఎస్ఎఫ్ బలగాలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన తర్వాత ఇలా బాంబు బెదిరింపులు రావడం ఇది రెండోసారి. మే 6న కూడా చండీగఢ్ నుంచి ముంబైకి వెళ్తున్న ఇండిగో విమానంలో బాంబు అమర్చినట్లు ఓ దుండగుడు ఫోన్ చేశాడు.

## సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు..

హైదరాబాద్, మే 13:సరస్వతి పుష్కరాలకు భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుండి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు వీసీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

ఈ నెల 14 నుంచి 24 వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ప్రకటించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రధాన పుష్కర ఘాట్‌లకు ఈ బస్సులు అందుబాటులో ఉండేలా ప్రణాళిక వేసినట్లు తెలిపారు.

జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్‌పల్లి, జీడిమెట్ల, మేడ్చల్, తదితర ప్రాంతాల నుంచి ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.కాగా, 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలనుకుంటే, వారి కాలనీలకు ప్రత్యేక బస్సులను పంపడానికి ఏర్పాట్లు చసినట్టు ప్రకటించారు. అటువంటి ప్రత్యేక బస్సులలో ముందస్తు రిజర్వేషన్ల కోసం, http://tgsrtcbus.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని తెలిపారు.

# 'మర్యాద రామయ్య' వారసులం కాలేమా !

## (14 మే "జాతీయ మర్యాద దినోత్సవం" సందర్భంగా)

మర్యాదకు నిలువెత్తు రూపం భద్రాద్రి రామయ్యే. మర్యాద రాముడిగా జీవితం గడపడం ఓ అద్భుత కళ. మర్యాదను ఆంగ్లంలో 'డీసెన్సీ' అని పిలుస్తాం. డీసెంట్‌గా ప్రవర్తిస్తే మనకు సమాజంలో మర్యాద రామన్న అని పేరు వస్తుంది, పలు ప్రయోజనాలను తెచ్చి పెడుతుంది. మర్యాద అనేది ఓ నైతిక ప్రవర్తన మాత్రమే. రాముడి భక్తి, ధర్మం, కరుణల అత్యున్నత ప్రమాణాలను కలిగిన శ్రీరాముడు మర్యాద పురుషోత్తముడు అయ్యాడు. ఇతరులతో మంచిగా, దయగా ఉండడమే మర్యాద అవుతుంది. మన మాటలు, చేతలు, దయాగుణం లాంటివి మన మర్యాదను ప్రభావితం చేస్తాయి. దురుసుతనం, అసభ్యత, స్వార్థం లాంటివి అమర్యాద పేరును తెచ్చి పెడతాయి. సున్నితంగా మాట్లాడటం, ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం, తీవ్రమైన చర్యలకు పూనుకోకపోవడం, వాదనలకు దిగకుండా సుహృద్భావ వాతావరణంలో చర్చించుకోవడం మర్యాదకు పునాదులు అవుతాయి.

### జాతీయ మర్యాద (డీసెన్సీ) దినోత్సవం:

మర్యాద అనేది సున్నితమైన వ్యక్తి ప్రత్యేక ప్రవర్తన. పెద్దలు, పిల్లలు, సహచరులతో సరిగ్గా నడుకోవలసిన విధానమే అసలైన మర్యాద. సంస్కృతంలో మర్యాద అంటే 'సరిహద్దు' అని అర్థం. సమాజంలో ప్రతి సందర్భంలో మనం ఏ మేరకు చొరవ తీసుకోవాలి, ఏం మాట్లాడాలి, ఎలా మాట్లాడాలో తెలిపే సరిహద్దులను మర్యాదగా పిలుస్తాం. హద్దులు దాటి మాట్లాడినా, చర్యకు ఉపక్రమించినా అమర్యాద అవుతుందని తెలుసుకోవాలి. ఏ విషయంలోనైనా హద్దులు దాటితే అధోగతే పడుతుందని తెలుసుకోవాలి. మర్యాద లేదా డీసెన్సీ ప్రాధాన్యాన్ని గుర్తించి అమెరికన్ మహిళ లిసా చొల్నోకి ప్రతి ఏట 14 మే రోజున "జాతీయ మర్యాద దినోత్సవం" లేదా "నేషనల్ డీసెన్సీ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. నిస్వార్థత, సరైన రీతిలో స్పందించడం, మాటలను తూటాలుగా కాకుండా ప్రేమతో సున్నితంగా వాడడం, వాదనకు దూరంగా ఉండడం, దయ/కరుణలకు బద్దులుగా ఉండడం, నైతికంగా ప్రవర్తించడం, సహనాన్ని కలిగి ఉండడం, ఆశావహ దృక్పథంతో ప్రవర్తించడం, నిజాయితీగా ఉండడం, గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకోవడం, కలుపుగోలుగా ఉండడం లాంటి లక్షణాలు మనకు మర్యాద రామయ్య పేరును మోసుకొని వస్తాయి.

### మర్యాదస్థులుగా నిలిపే సూత్రాలు:

ఇతరులను, వారి అభిప్రాయాలను సముచితంగా గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇతరుల అభిప్రాయాలను వ్యతిరేకించినా సున్నితంగా చెప్పగలగాలి. మాటలను అదుపులో పెట్టుకోవాలి. అనేక సందర్భా?? మన మాటలే మనకు శత్రువును పెంచుతాయి, అపకీర్తిని తెచ్చి పెడతాయి. వాదన కాకుండా చర్చించడం నేర్చుకోవాలి. వాదనలతో మనుషులు హద్దు మీరి మాట్లాడడం లేదా చేయకూడని పనులు చేయడం లేదా ఇతరులను నొప్పించడా జరుగుతుందని తెలుసుకోవాలి. వాదనలు కోపాలకు దారి తీసి, కొట్లాటల వరకు తీసుకు వెళతాయి. పిల్లలు, యువతలో మర్యాద బీజాలను నాటి మహా మర్యాద వృక్షాలుగా పెంచుదాం. మర్యాదపూర్వకమైన సమాజం సుఖశాంతులతో ప్రశాంతంగా ఉంటుంది.

డిజిటల్ యుగంలో మాటలు తగ్గిపోయి, ఆన్‌లైన్ రాతలు పెరిగాయి. పిల్లలు మానవ సంబంధాల విలువలను తెలుసుకోలేక పోతున్నారు. ప్రజా సంబంధాలు, కీర్తిప్రతిష్టలు, నమ్మకం, సముచిత గౌరవాలకు పునాదిగా మన మర్యాద కలిగిన ప్రవర్తన ఉపకరిస్తుంది. ప్రతి సందర్భంలో మర్యాద గీత దాటవద్దు, అపఖ్యాతి పాలుకావద్దు. మనిషికి మాత్రమే అద్భుత వ్యక్తిత్వ శాశ్వత ఆభరణంగా నిలుస్తున్న 'మర్యాద లేదా డీసెన్సీ"ని స్వంతం చేసుకుందాం, మర్యాదరామన్న వారసులుగా పేరు తెచ్చుకుందాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# న్యూఢిల్లీలో మేఘాలయ స్వయం సహాయక బృంద సభ్యులతో ఉపరాష్ట్రపతి చర్చ



న్యూఢిల్లీ, మే 13:భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధంఖర్ ఈరోజు ఇలా అన్నారు, "ఉచితంగా, దానాల ద్వారా ఒక వ్యక్తి జేబును శక్తివంతం చేయడం నిజమైన సాధికారత కాదు. నిజమైన సాధికారత అంటే మీరు వ్యక్తిని చేతితో పట్టుకుని ఆ వ్యక్తి తనకు తానుగా సాధికారత పొందేలా చేయడం. అది ఆనందాన్ని తెస్తుంది, సంతృప్తిని తెస్తుంది, అది మీకు అంతర్గత బలాన్ని ఇస్తుంది మరియు మీ కుటుంబాలకు గర్వకారణంగా కూడా ఉంటుంది."

ఈరోజు న్యూఢిల్లీలో గారో హిల్స్, ఖాసీ హిల్స్ మరియు జైంటియా హిల్స్ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మేఘాలయ స్వయం సహాయక బృందాల సభ్యులను ఉద్దేశించి శ్రీ ధంఖర్ మాట్లాడుతూ, "మన దేశంలోని ఈశాన్య ప్రాంతం మన రత్నం. 90లలో, అంటే దాదాపు మూడు దశాబ్దాల క్రితం, భారత ప్రభుత్వానికి ఒక విధానం ఉండేది మరియు ఆ విధానం 'తూర్పు వైపు చూడండి'. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ విధానానికి అదనపు కోణాన్ని ఇచ్చారు – 'తూర్పు వైపు చూడండి' నుండి 'తూర్పు వైపు చూడండి'. మరియు ఆ చర్య చాలా ప్రభావవంతంగా జరిగింది. 'తూర్పు వైపు చూడండి, తూర్పు వైపు చూడండి' విధానం కింద సాధించిన పురోగతిని హైలైట్ చేస్తూ, మేఘాలయ పర్యాటకం, మైనింగ్, ఐటీ మరియు సేవలలో అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని ఉపరాష్ట్రపతి నొక్కి చెప్పారు.

ఆర్థిక వృద్ధి మరియు మహిళా సాధికారతలో రాష్ట్రం సాధించిన విజయాలను ఆయన ప్రశంసించారు, కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలో దార్శనిక నాయకత్వాన్ని ప్రశంసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దశాబ్ద కాలంగా సాధించిన పాలనా సంస్కరణలు మరియు అభివృద్ధిని ఉపరాష్ట్రపతి ప్రశంసిస్తూ, "అధికారులు సరైన దిశలో పనిచేయడానికి దార్శనిక నాయకత్వం ప్రేరేపిస్తుంది. అదృష్టవశాత్తూ మన దేశంలో ఇది గత దశాబ్ద కాలంగా జరుగుతోంది మరియు మీ రాష్ట్రంలో కూడా ఇది జరుగుతోంది. ప్రధానమంత్రి మోడీ దార్శనిక నాయకత్వంలో, గత దశాబ్దంలో దేశం ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, సాంకేతికత మరియు మహిళా అభివృద్ధి, మహిళా సాధికారతలో ప్రపంచం అసూయపడే మైలురాళ్లను సాధించింది. మన గిరిజన సంస్కృతి ఉజ్వలంగా ఉంది. మన గిరిజన సంస్కృతి మన సంపద"

రాష్ట్ర ఆర్థిక పురోగతిని ప్రశంసిస్తూ, ఉపరాష్ట్రపతి, "ఒక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి, ఊఆఖ ద్వారా నిర్ణయించబడుతుంది. మరియు దాని కోసం మేఘాలయ రాష్ట్రం 13% పెరుగుదలను చూసింది. సంవత్సరానికి 13% పెరుగుదల చాలా ప్రశంసనీయం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి తన లోతైన నిబద్ధతకు అభినందనలు. మరియు ప్రస్తుతం, ఇది 66,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మేఘాలయ అనేది హృదయ పరంగా పెద్ద రాష్ట్రం, కానీ భౌగోళికంగా కాదు. అంత పెద్దది కాదు. కానీ మీ ఆర్థిక వ్యవస్థ పరిమాణం బాగుంది. మీరు గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. మరియు మీ లక్ష్యం ఏమిటంటే రాష్ట్రం 2028 నాటికి వి10 బిలియన్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకుంది.

సమ్మిళిత వృద్ధి ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ, ఉపరాష్ట్రపతి ఇలా అన్నారు, "రాష్ట్రంలో అపారమైన ప్రతిభ, పర్యాటకం, మైనింగ్, ఐటీ, సేవా రంగంలో అపారమైన సామర్థ్యం ఉంది. కానీ అంతకంటే ముఖ్యమైనది ఏమిటంటే, మానవ వనరులను పెంపొందించుకోవాలి. మానవ వనరులు స్వతంత్రంగా ఉండాలి. మరియు ఆ వర్గంలో కూడా, మహిళలు ముందుకు వచ్చినప్పుడు సామాజిక వృద్ధి, ఆర్థిక అభివృద్ధి సమతుల్యంగా ఉంటుంది. రివాల్వింగ్ ఫండ్ మరియు సంఖ్య రెండింటికీ సంబంధించి పది రెట్లు పెరుగుదల ఉండటం నాకు చాలా సంతోషంగా మరియు ఆనందంగా ఉంది."

# మురళి నాయక్ జీవితం యువతకు స్ఫూర్తి దాయకం - జగన్

**-మురళి నాయక్ తల్లిదండ్రులకు జగన్ పరామర్శ**
**-మురళి నాయక్ త్యాగం రాష్ట్రానికి గర్వకారణం**
**-నాయక్ కుటుంబానికి రూ. 25లక్షలు జగన్ సాయం**

-మురళి నాయక్ తల్లిదండ్రులకు జగన్ పరామర్శ

-మురళి నాయక్ త్యాగం రాష్ట్రానికి గర్వకారణం

-నాయక్ కుటుంబానికి రూ. 25లక్షలు జగన్ సాయంభారత్–పాకిస్తాన్ ల మధ్య జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన అగ్నివీర్ జవాన్ మురళి నాయక్ యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు జగన్ ..శ్రీ సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం కల్లితాండ గ్రామాన్ని సందర్శించారు. , ఇటీవల భారత దేశ తరఫున పాకిస్తాన్ తో యుద్ధంలో పోరాడి వీర మరణం పొందిన మురళి నాయక్ తల్లిదండ్రులు శ్రీరామ్ నాయక్, జ్యోతిబాయ్ లను, వారి బంధువులను పరామర్శించారు. జగన్ సుమారు 20 నిమిషాల కు పైగా నాయక్ తల్లిదండ్రులతో ఉన్నారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మరణం విషయం, దీనికి ముందు మురళి నాయక్ చదువుల్లో ఎలా ఉన్నాడు. ఆది నుంచి మిలిటరీ పట్ల మురళి నాయక్ కు ఉన్న మక్కువ తదితర అంశాల గురించి మురళి తల్లిదండ్రులు జగన్ కు వివరించారు.

అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ మురళి నాయక్ త్యాగం ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. మురళి నాయక్ ను సజీవంగా తీసుకురాలేనప్పటికీ, ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, ప్రకటించిన ఇతర సదుపాయాలు పట్ల జగన్ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సందర్భంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ వంతు బాధ్యతగా రూ 25 లక్షలు ఆర్థిక సహాయం అందజేసి, అన్ని విధాల ఆ కుటుంబానికి తోడుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షురాలు కేవీ ఉషశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యేలు వై విశ్వేశ్వర్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, అత్తిరు చాంద్ బాషా, కదిరి నసమన్వయకర్త వైకాపా సమన్వయకర్త బివిస్ మక్బూల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# 2023-24 ఆర్థిక సంవత్సరంలో 819 మిలియన్ టన్నులుగా ఉన్న కార్గో హ్యాండ్లింగ్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 855 మిలియన్ టన్నులకు పెరిగింది

న్యూఢిల్లీ, మే 13:భారతదేశపు ప్రధాన ఓడరేవులు గత దశాబ్దంలో స్థిరంగా అద్భుతమైన పురోగతిని ప్రదర్శించాయి, 2024-25 ఆర్థిక సంవత్సరం కార్గో హ్యాండ్లింగ్, కార్యాచరణ సామర్థ్యం మరియు మౌలిక సదుపాయాల ఆధునీకరణ వరంగా ఒక మైలురాయి సంవత్సరంగా ఉద్భవించింది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో, మేజర్ పోర్టులు కార్గో హ్యాండ్లింగ్‌లో 4.3% వార్షిక వృద్ధి రేటును నమోదు చేశాయి, ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో 819 మిలియన్ టన్నులుగా ఉన్న నుండి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ది855 మిలియన్ టన్నులకు పెరిగింది. ఈ పెరుగుదల పెరుగుతున్న వాణిజ్య పరిమాణాలను తట్టుకోవడంలో ప్రధాన ఓడరేవుల స్థితిస్థాపకత మరియు సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే కంటైనర్ త్రూపుట్ (10%), ఎరువుల కార్గో హ్యాండ్లింగ్ (13%), కార్గో హ్యాండ్లింగ్ (3%) మరియు ఇతర వస్తువుల హ్యాండ్లింగ్ (31%) పెరగడం వల్ల ట్రాఫిక్ పెరుగుదల జరిగింది.

ప్రధాన ఓడరేవులలో నిర్వహించబడే వస్తువులలో, పెట్రోలియం, చమురు మరియు కందెనలు (ఖూఒ) - ముడి, పెట్రోలియం ఉత్పత్తులు మరియు ఒఖఉ/ఒొఒఉ - 254.5 మిలియన్ టన్నులు (29.8%), తరువాత కంటైనర్ ట్రాఫిక్ 193.5 మిలియన్ టన్నులు (22.6%), బొగ్గు 186.6 మిలియన్ టన్నులు (21.8%), మరియు ఇనుప ఖనిజం, గుళికలు, ఎరువులు మరియు మరిన్ని వంటి ఇతర కార్గో వర్గాలతో చార్టులలో అగ్రస్థానంలో ఉన్నాయి.

ప్రధాన ఓడరేవుల చరిత్రలో మొదటిసారిగా, పారాదీప్ పోర్ట్ అథారిటీ మరియు దీన్‌దయాళ్ పోర్ట్ అథారిటీ 150 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ మార్కును అధిగమించాయి, సముద్ర వాణిజ్యం మరియు కార్యాచరణ శ్రేష్ఠతకు కీలక కేంద్రాలుగా వారి హోదాను బలోపేతం చేశాయి. ఇంతలో, జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ 7.3 మిలియన్ ుఇజలను నిర్వహించడం ద్వారా రికార్డును సృష్టించింది, ఇది సంవత్సరానికి 13.5% వృద్ధిని ప్రతిబింబిస్తుంది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో, భారతీయ ఓడరేవులు సమిష్టిగా 962 ఎకరాల భూమిని పోర్టు ఆధారిత పారిశ్రామికీకరణ కోసం కేటాయించాయి, ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7,565 కోట్ల ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తుందని అంచనా. ఇంకా, లీజుదారులు కేటాయించిన భూమిపై 68,780 కోట్ల భవిష్యత్ పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నారు, ఇది పోర్టు ఆధారిత అభివృద్ధిపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఈ పరివర్తనలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించింది, ప్రధాన ఓడరేవులలో ఖఖఖ ప్రాజెక్టులలో పెట్టుబడులు మూడు రెట్లు పెరిగాయి, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1,329 కోట్ల నుండి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3,986 కోట్లకు, ఇది బలమైన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని హైలైట్ చేస్తుంది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్యాచరణ పనితీరు మెరుగుపడుతూనే ఉంది, 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రీ-బెర్తింగ్ డిటెన్షన్ (ఖఃఆ) సమయం (పోర్ట్ ఖాతాలో) ది36% మెరుగుపడింది. ఆర్థికంగా, మేజర్ పోర్ట్‌ల మొత్తం ఆదాయం 2024-25 ఆర్థిక సంవత్సరంలో 8% పెరిగి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో ?22,468 కోట్ల నుండి ?24,203 కోట్లకు పెరిగింది. అదేవిధంగా, ఆపరేటింగ్ మిగులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో ?11,512 కోట్ల నుండి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7% పెరిగి ?12,314 కోట్లకు చేరుకుంది.

గౌరవనీయులైన ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ తన ఆనందాన్ని మరియు గర్వాన్ని వ్యక్తం చేస్తూ ఇలా అన్నారు:

''2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోని ప్రధాన ఓడరేవులు సాధించిన అద్భుతమైన విజయాల పట్ల నేను చాలా గర్వపడుతున్నాను, ఈ సంవత్సరం మన గౌరవనీయులైన ప్రధానమంత్రి పరివర్తనాత్మక దృక్పథం మరియు నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆయన మార్గదర్శకత్వంలో, మంత్రిత్వ శాఖ ఓడరేవు మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి మరియు ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది, భారతదేశ సముద్ర రంగంలో అపూర్వమైన వృద్ధికి మార్గం సుగమం చేసింది.

ఈ దశాబ్దపు పురోగతిని నడిపించడంలో అంకితభావం మరియు నిబద్ధత కీలక పాత్ర పోషించిన మంత్రిత్వ శాఖ, ఓడరేవు అధికారులు, అధికారులు మరియు ఉద్యోగుల సహకార ప్రయత్నాలు లేకుండా ఈ మైలురాళ్ళు సాధ్యం కాదు. రికార్డు స్థాయిలో కార్గో నిర్వహణ నుండి కార్యాచరణ పారామితులు మరియు ఆర్థిక పనితీరులో గణనీయమైన మెరుగుదలల వరకు, 2024-25 ఆర్థిక సంవత్సరం సాధించిన విజయాలు భారతదేశం యొక్క పెరుగుతున్న వాణిజ్య ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి మన ఓడరేవుల స్థితిస్థాపకత మరియు సంసిద్ధతను ప్రతిబింబిస్తాయి.

# కూల్ డ్రింక్ వ్యాన్ బోల్తా.. ఎత్తుకెళ్లిన జనాలు!



విజయవాడ, మే 13: విజయవాడ -మచిలీపట్నం జాతీయ రహదారిపై ఒక శీతలపానీయాల లోడుతో వెళుతున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో వాహనంలోని ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే, రోడ్డుపై చెల్లాచెదురుగా పడిన కూల్ డ్రింక్ కేసులను స్థానికులు, అటుగా వెళుతున్న వాహనదారులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళితే.. విజయవాడ నుంచి మచిలీపట్నం వైపు కూల్ డ్రింక్ కేసులతో ఒక వ్యాన్ ప్రయాణిస్తోంది. మార్గమధ్యంలో అతివేగం కారణంగా వాహనం టైర్ అకస్మాత్తుగా పేలిపోయింది. దీంతో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో వ్యాన్ రోడ్డుపైనే బోల్తా కొట్టింది. ఈ ఘటనతో వ్యానులో ఉన్న కూల్ డ్రింక్స్ డబ్బాలు, కేసులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి.

వ్యాన్ బోల్తా పడటంతో రోడ్డుపై పడిన కూల్ డ్రింక్స్ కేసులను చూసిన కొందరు వాహనదారులు, స్థానికులు వాటిని చేజిక్కించుకునేందుకు పోటీపడ్డారు. ప్రమాదానికి గురైన వారికి సహాయం చేయాల్సింది పోయి, డ్రింక్స్ దొరికించుకోవాలనే ఆత్రుత వారిలో కనిపించింది. ఎవరికి దొరికినన్ని కూల్ డ్రింక్స్ బాటిళ్లు, కేసులను వారు తీసుకుని అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ తతంగానికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమవుతోంది. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. రహదారిపై బోల్తా పడిన వాహనాన్ని తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు.

# రాంగ్ రూట్ లో బైక్ ను ఢీకొన్న కారు.. ఇద్దరి పరిస్థితి విషమం

మెదక్, మే 12: అతివేగంగా రాంగ్ రూట్ లో వచ్చిన కారు బైక్ ను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గేటు సమీపాన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే? మండల పరిధిలోని రాజపేట గ్రామానికి చెందిన ఊరట్ల లక్ష్మణ్, తోళ్ల రమేష్ ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెంకట్రావుపేట్ నుండి నర్సాపూర్ వైపు వెళుతుండగా నర్సాపూర్ నుండి మెదక్ వైపు వస్తున్న కారు అతివేగంగా రాంగ్ రూట్ లో వచ్చి బైకును ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న రమేష్, లక్ష్మణ్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 సహాయంతో ఆసుపత్రికి తరలించారు.

# ఇంధన భద్రత మరియు స్థిరత్వం కోసం దీర్ఘకాలిక చర్యగా అణు విద్యుత్ సౌకర్యాన్ని స్థాపించే అవకాశాన్ని గోవా అన్వేషించవచ్చు : శ్రీ మనోహర్ లాల్

న్యూఢిల్లీ, మే 13:కేంద్ర విద్యుత్ మరియు గృహనిర్మాణం & పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ మనోహర్ లాల్, గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ మరియు సీనియర్ అధికారులతో ఈరోజు పనాజీలో వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ రంగ అభివృద్ధి, నష్ట తగ్గింపు కార్యక్రమాలు మరియు పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం కింద పురోగతిపై ఈ సమావేశం దృష్టి సారించింది.

విద్యుత్ లభ్యతను నిర్ధారించడంలో మరియు సార్వత్రిక విద్యుదీకరణను సాధించడంలో ప్రభావవంతమైన ప్రయత్నాలకు గోవా ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖను ప్రశంసిస్తూ, శ్రీ మనోహర్ లాల్, ''ుంఆఅ నష్టాలను 9.32%కి తగ్గించడంలో గోవా ఆదర్శప్రాయమైన పనితీరును కనబరిచింది, ఇది జాతీయ సగటు కంటే చాలా తక్కువ. రాష్ట్రం తన విద్యుత్ పంపిణీ వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఇది నిదర్శనం" అని అన్నారు.

నష్టాలను తగ్గించే లక్ష్యంతో ఖీఆూ కింద మౌలిక సదుపాయాల పనులను అమలు చేయడంలో రాష్ట్రం గణనీయమైన పురోగతిని మంత్రి ప్రశంసించారు. అయితే, డేటా అనలిటిక్స్ మరియు AI/ML సాధనాల ద్వారా DISCOMలతో వినియోగదారుల నిశ్చితార్థంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల సామర్థ్యం ఉన్న స్మార్ట్ మీటరింగ్ వేగాన్ని వేగవంతం చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

"ఇప్పుడు కాంట్రాక్టులు అప్పగించబడినందున, అమలు ఊపందుకుంటుందని నేను విశ్వసిస్తున్నాను. ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీలు, వాణిజ్య మరియు పారిశ్రామిక యూనిట్లు మరియు అధిక లోడ్ ఉన్న వినియోగదారులలో స్మార్ట్ మీటర్ల సంతృప్తతకు ప్రాధాన్యత ఇవ్వడం డిజిటలైజేషన్ మరియు మెరుగైన సేవా డెలివరీని నిర్ధారించడంలో సహాయపడుతుంది'' అని శ్రీ మనోహర్ లాల్ పేర్కొన్నారు.

కార్యాచరణ సామర్థ్యం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, యుటిలిటీ నష్టాలను మరింత తగ్గించాలని మరియు గ్రిడ్‌లో మరింత పునరుత్పాదక శక్తిని అనుసంధానించాలని మంత్రి రాష్ట్రాన్ని ప్రోత్సహించారు. ఇది విద్యుత్ సరఫరా ఖర్చును తగ్గించడానికి మరియు మొత్తం పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు.

రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్‌లు మరియు కొత్త విద్యుత్ కనెక్షన్‌ల కోసం విధానాలను సరళీకృతం చేయడంలో గోవా పౌర కేంద్రీకృత ప్రయత్నాలను శ్రీ మనోహర్ లాల్ కూడా గుర్తించారు, ఇది వినియోగదారుల జీవన సౌలభ్యాన్ని పెంచుతుంది. గోవా విద్యుత్‌లో దాదాపు 80% రాష్ట్రం వెలుపల నుండి సేకరిస్తున్న ందున, స్థానిక విద్యుత్ ఉత్పత్తికి సాధ్యమయ్యే అన్ని మార్గాలను అన్వేషించాలని మంత్రి రాష్ట్రాన్ని కోరారు. ఇంధన భద్రత మరియు స్థిరత్వం కోసం దీర్ఘకాలిక చర్యగా అణు విద్యుత్ సౌకర్యాన్ని స్థాపించే అవకాశాన్ని పరిగణించాలని కూడా ఆయన రాష్ట్రాన్ని ప్రోత్సహించారు. రాష్ట్రం తన ఇంధన లక్ష్యాలను సాధించడంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ పూర్తి మద్దతును అందిస్తుందని హామీ ఇవ్వడంతో సమావేశం ముగిసింది.


## జీవజలం చలం

### సాహిత్య స్మారకోపన్యాస సభ

18.5.2025 ఆదివారం సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతి, కాన్ఫరెన్స్ హాలులో చలం సాహిత్య స్మారకోపన్యాస సభ జరుగుతుంది


చలం స్త్రీ, ప్రేమలేఖల గ్రంథాలపై
కె. ఎన్. మల్లీశ్వరి, నెల్లుట్ల రామాదేవి ప్రసంగిస్తారు

మామిడి హరికృష్ణ ఆప్తవాక్యం పలుకుతారు

చలం స్త్రీ, ప్రేమలేఖలలోని కొన్ని ముఖ్య భాగాలను -
డా. సలీమా, డా. లక్ష్మీ అసిరెడ్డి, డా. దాసోజు పద్మావతి, డా. శ్రీ భాష్యం అనురాధ, నస్రీన్ ఖాన్ లు వినిపిస్తారు

ఈ సభకు మీరు తప్పక రావాలని మనవి

-- నాళేశ్వరం శంకరం
కన్వీనర్, చలం భావన




# అమ్మ, అమ్మమ్మ కలిసి పసిగుడ్డును చిదిమేశారు..

అమరావతి, మే 13:కులాంతర వివాహం చేసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయిన కూతురు.. మనవడు పుట్టాక తిరిగొచ్చింది. ఈసారి తమ కులంలోనే మంచి సంబంధం చూసి కూతురుకు మళ్లీ పెళ్లి చేయాలని ఆ తల్లి భావించింది. రెండో పెళ్లికి అడ్డంకిగా మారుతుందనే ఉద్దేశంతో ఐదు నెలల పసికందును హత్య చేసింది. ఈ అమానవీయ సంఘటన ఏపీలోని పిఠాపురం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

పిఠాపురం మండలం నరసింగపురానికి చెందిన శైలజ, సతీష్ ప్రేమించుకున్నారు. రెండేళ్ల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు. రెండేళ్ల వారి కాపురానికి గుర్తుగా ఐదు నెలల బిడ్డ యశ్వంత్ ఉన్నాడు. సతీష్ తమ కులం కాకపోవడంతో శైలజ తల్లికి ఈ పెళ్లి ఇష్టంలేదు. ఈ క్రమంలోనే సతీష్ తో మనస్పర్థల కారణంగా కొడుకును తీసుకుని శైలజ పుట్టింటికి చేరుకుంది. మనవడితో వచ్చిన కూతురును ఆదరించిన తల్లి.. నెమ్మదిగా శైలజ మనసు మార్చింది. తమ కులంలోనే మంచి యువకుడిని చూసి మళ్లీ పెళ్లి చేస్తానని చెప్పింది. అయితే, పునర్వివాహానికి బిడ్డ అడ్డంకిగా మారతాడని, బిడ్డను అడ్డుతొలగించుకోవాలని ఇద్దరూ కలిసి పథకం వేశారు. ఈ నెల 6న పసికందు యశ్వంత్ గొంతు నులిమి హత్య చేశారు. ఆపై పక్కింట్లోని బావిలో పడేశారు. గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసి తన బిడ్డను చంపేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులను నమ్మించేందుకు ఇంటి ముందు ముగ్గు వేసి, నిమ్మకాయలు పెట్టి క్షుద్ర పూజలు జరిగినట్లు సీన్ సృష్టించారు. తల్లీకూతుళ్ల ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులు తమదైన శైలిలో విచారించగా తాము చేసిన ఘోరాన్ని వారు బయటపెట్టారు.

# నడివీధి గంగమ్మను దర్శించుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి



చిత్తూరు, మే 13 : చిత్తూరులో నడివీధి గంగమ్మ అమ్మవారిని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా గిరింపేటలో గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎంతో వైభవంగా నిర్వహించే నడివీధి గంగమ్మ జాతరలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. నడివీధి గంగమ్మ ఆలయ ధర్మకర్త, మాజీ శాసనసభ్యులు సీకే బాబు అమ్మవారి ప్రసాదములు మంత్రికి అందజేశారు.

అనంతరం మురుకంబట్టు, దొడ్డిపల్లిలలో ప్రతిష్ఠించిన అమ్మవార్లను మంత్రి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రికి, శాసనసభ్యులకు, మేయర్, చుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్సీలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మంత్రితో పాటు నగర మేయర్ ఆముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే దొరబాబు, ఏ.ఎస్. మనోహర్, నాయకులు చల్లా బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జండాతో నాని అజెండా : ఎమ్మెల్యే కొలికపూడి

అమరావతి మే 13: వైసీపీ జెండాను భుజాలపై మోస్తూ, తాడేపల్లి స్క్రిప్ట్ నే అజెండాగా చేసుకునే మాజీ ఎంపీ కేశినేని నాని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాస రావు విమర్శించారు. రాజకీయాలు, పలుకబడితో బ్యాంకులను బురిడీ కొట్టించిన నాని తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు ఆరోపించారు. కొత్తగా ఏర్పాటు చేసిన సెల్ కంపెనీలకు ఆదాయాన్ని పెద్ద ఎత్తున మళ్లిస్తున్నారని ఆ కంపెనీలపై పూర్తిస్థాయిలో సిబిఐ విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. నిష్కల్మషంగా జిల్లా ప్రజలకు ప్రజాసేవ చేస్తున్న ఎంపీ కేశినేని చిన్నికి అండగా జిల్లాలోని ఏడుగురు శాసనసభ్యులతో పాటు ప్రజలంతా ఆయన వెనుకే ఉన్నారని చెప్పారు.

విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ? ప్రజా జీవితంలో వున్నా వాళ్ళు మాట్లాడే మాటలు, వ్యక్తిగత వ్యాపార విషయాలు, ప్రజలు నిశితంగా గమనిస్తారని చెప్పారు. మాజీ ఎంపీ కేశినేని నాని ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్నిపై బురద చల్లే కార్యక్రమం, గుడ్డ కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తున్నారని, ఇది ఎంతమాత్రం సహించరానిదన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మెడికల్ క్యాంపులు, జాబ్ మేళాలు, అన్నా క్యాంటీన్ లు అనేక సేవా కార్యక్రమాలు చేసి, జిల్లా ప్రజల మనసు గెలిచి ప్రజల నుండి వచ్చిన వ్యక్తి చిన్ని అన్నారు. ఇలాంటి వ్యక్తి పై బురద చల్లి లిక్కర్ స్కాం ను డైవర్ట్ చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు.

ఉద్దేశ పూర్వకంగా కేశినేని నాని బ్యాంకు రుణం ఎగ్గొట్టి తీవ్ర ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఒక కంపెనీ పెట్టి రుణం తీసుకుని బ్యాంకుని మోసం చేసి, కంపెనీ పేరుమార్చి భార్య భర్తలు ఇద్దరు పేర్లు మార్చి తన దగ్గర పని చేసే ఇద్దరినీ డైరెక్టర్స్ గా పెట్టి బ్యాంకులకు బురిడీ కొట్టించారని తెలిపారు. ఆదాయాన్ని డైవర్ట్ చేసి ఆంధ్ర క్యాంటీన్ ప్రైవేట్ లిమిటెడ్ అని కూతుర్లని పెట్టి అక్కడ మోసం చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఏదొక సంస్థను అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరాలకి నాని పాల్పడినట్లు తెలిపారు. టీం ఎన్టీఆర్ జిల్లా లో 7మంది శాసనసభ్యులు ఈ 11 నెలల కాలంలో చిన్ని చేసిన అభివృద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. మీరు 10 సంవత్సరాల్లో చేసింది ఏంటో చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : జెర్రిపోతుల ధనుంజయ




నల్గొండ, మే 13:కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ మే 20న కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు జెర్రిపోతుల ధనుంజయ పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె గోడ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నట్లు తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఎగుమతి దిగుమతి పనులు చేస్తూ తమ రక్తాన్ని చెమటగా మార్చి సరుకుల రవాణాలో కార్మికులు కీలక భూమిక పోషిస్తున్నట్లు చెప్పారు.

ఇంత చాకిరి చేస్తున్నా హమాలీలకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సామాజిక భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లు ఆయన ఆరోపించారు. కార్మిక వర్గానికి స్వాతంత్ర్యానికి ముందు తర్వాత పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో తమకున్న మందబలంతో ఆమోదింప చేస్తుందని దుయ్యబట్టారు.

ఈ కోడ్స్ అమలైతే కార్మిక హక్కులన్నీ హరించిపోతాయని, రెండు సంవత్సరాలకు ఒకసారి యజమానులతో భేరసారాలు ఆడి హమాలీల కూలి రేట్లు పెంచుకునే సాంప్రదాయం లేకుండా పోతుందన్నారు.

అలాగే సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితంగా సమ్మె చేసే హక్కు, ఉమ్మడి భేరసారాల హక్కులు లేకుండా పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకుడు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం నాయకులు బల్లెం స్వామి, ఈరటి వెంకటయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సాయం కృష్ణయ్య, శేఖర్, నాగేశ్, నాగరాజు, చిరంజీవి, ఆకాశ్, లింగస్వామి, అశోక్ పాల్గొన్నారు.


చతుర్థ వర్ధంతి సమావేశం



కే కే ఆర్ సంస్మరణ ప్రసంగం

15 మే, 2025
సాయంత్రం 6 గంటలకు

జననం: 14-06-1941 - నిర్యాణం 15-05-2021

సంస్మరణ ప్రసంగం
పాశ్చాత్య సాహిత్య విమర్శ-మౌలిక వాచకాలు
ప్రొ. బి. తిరుపతి రావు
Dept. of English & Communications
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

పుస్తకావిష్కరణ
ఆధునికత (కెకెఆర్ సంస్మరణ ప్రసంగం-1)
ప్రొ. అద్లూరి రఘురామరాజు

తెలంగాణ సారస్వత పరిషత్
తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్

అందరూ ఆహ్వానితులే... - కుటుంబ సభ్యులు, మిత్రులు, శిష్యులు


# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ గృహ లబ్ధిదారులకు తాళాలు అందజేస్తారు

న్యూఢిల్లీ, మే 13:కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మే 13న రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కేంద్ర పథకాల అమలును సమీక్షిస్తారు.

నయా రాయ్‌పూర్ సచివాలయంలో శ్రీ చౌహాన్ కేంద్ర పథకాలను సమీక్షిస్తారు. దానికి ముందు, శ్రీ చౌహాన్ సచివాలయ ప్రాంగణంలో ఒక మొక్కను నాటుతారు. ఆ తర్వాత, కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ అంబికాపూర్‌కు వెళ్తారు.

అంబికాపూర్‌లోని పీజీ కళాశాల మైదానంలో నిర్వహించే "మోర్ ఆవాస్ మోర్ అధికార్" కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్ పాల్గొంటారు. కార్యక్రమంలో, ముఖ్య అతిథి శ్రీ చౌహాన్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ మరియు ప్రధాన మంత్రి జన్మన్ లబ్ధిదారులకు తాళాలు అందజేస్తారు. గృహ నిర్మాణాన్ని ప్రారంభించే లబ్ధిదారులకు ఆయన భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి, మంజూరు పత్రాలను అందజేస్తారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన యొక్క 51,000 మంది కొత్త లబ్ధిదారులకు గృహ ప్రవేశ వేడుకను కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్ నిర్వహిస్తారు. స్వయం సహాయక బృంద సభ్యులు మరియు అత్యుత్తమ కృషి చేసిన లక్షపతి దీదీలను కూడా సత్కరిస్తారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి అధ్యక్షత వహిస్తారు. కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ తోఖాన్ సాహు, ఉప ముఖ్యమంత్రి శ్రీ విజయ్ శర్మ, ఉప ముఖ్యమంత్రి శ్రీ అరుణ్ సావో, అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ రమణ్ సింగ్ ప్రత్యేక అతిథులుగా హాజరవుతారు. ఆర్థిక మంత్రి శ్రీ ఓ.పి. చౌదరి, వ్యవసాయ మంత్రి శ్రీ రామ్ విచార్ నేతమ్, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి శ్రీ శ్యామ్ బిహారీ జైస్వాల్, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రి శ్రీమతి లక్ష్మీ రాజ్‌వాడే మరియు ఇతర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# భక్తి, సంస్కృతి మరియు సృజనాత్మకతతో బుద్ధ జయంతిని జరుపుకున్నారు



న్యూఢిల్లీ, మే 13:వెసక్ లేదా బుద్ధ జయంతి అని కూడా పిలువబడే బుద్ధ పూర్ణిమ పవిత్ర సందర్భంగా, న్యూఢిల్లీలోని నేషనల్ మ్యూజియం బుద్ధుని పవిత్ర అవశేషాలను పూజిస్తూ ఆ రోజును జరుపుకుంది, ఇది భక్తి, సంస్కృతి మరియు కళాత్మక వ్యక్తీకరణతో నిండిన కార్యక్రమం.

ఉత్సవ పుష్ప సమర్పణలకు సంస్కృతి మరియు పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ మరియు పార్లమెంటరీ వ్యవహారాలు ఢ మైనారిటీ వ్యవహారాల మంత్రి శ్రీ కిరెన్ రిజిజు నాయకత్వం వహించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ తరపున కేంద్ర మంత్రి శ్రీ కిరెన్ రిజిజు, ప్రపంచ బౌద్ధ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేసారు మరియు నేటి ప్రపంచంలో బుద్ధుని కరుణ మరియు సామరస్యం యొక్క బోధనల ఔచిత్యాన్ని నొక్కి చెప్పారు. పవిత్ర అవశేషాల పట్ల ఇంత విస్తృత భాగస్వామ్యం మరియు భక్తిని చూడటం పట్ల ఆయన తీవ్ర సంతృప్తిని వ్యక్తం చేశారు.

కేంద్ర సాంస్కృతిక మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్, బుద్ధుని జీవిత సంఘటనలను, ముఖ్యంగా ఎనిమిది గొప్ప అద్భుతాలను (అష్టమప్రతిహార్య) వర్ణించే శిలాఫలకాలలో ఒకదానిపై దృష్టి సారించారు. బోధిసత్వులు, కిరీటధారణ బుద్ధుడు, అతీంద్రియ బుద్ధులు (పంచతగత), దేవతలు మరియు ఉపనది దేవతలు (ఇష్టదేవతలు) సహా మహాయాన మరియు వజ్రయాన బౌద్ధమతంలోని వివిధ బౌద్ధ దేవతల ప్రతిమలను చూసి అతిథులు ఆసక్తిగా ఉన్నారు.

నేషనల్ మ్యూజియం డైరెక్టర్ జనరల్ శ్రీ గుర్మీత్ సింగ్ చావ్లా; అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య డైరెక్టర్ జనరల్ శ్రీ అభిజిత్ హాల్దర్; మరియు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ సమర్ నందా, గౌరవనీయులైన సన్యాసులు, పండితులు మరియు సందర్శకులతో కలిసి ఈ శుభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంత్రులు బుద్ధ గ్యాలరీలో గైడెడ్ టూర్‌ను ప్రారంభించారు, కళ మరియు పురాతన వస్తువుల ఉత్కంఠభరితమైన సేకరణ ద్వారా బుద్ధుని జీవితం, బోధనలు మరియు శాశ్వత తత్వశాస్త్రాన్ని అన్వేషిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని పిప్రాహ్వా నుండి తవ్విన కపిలవస్తు అవశేషాలు గ్యాలరీలో నిక్షిప్తం చేయబడ్డాయి మరియు ఆ రోజు వేడుకలకు కేంద్రంగా ఉన్నాయి. ఈ ప్రదర్శన బౌద్ధమతం యొక్క అనికోనిక్ ప్రాతినిధ్యాల నుండి మధుర మరియు గాంధారాలలో ప్రారంభ ఐకానిక్ చిత్రాల వరకు మరియు సారనాథ్, పాల, చోళ మరియు భౌమకర కాలాల ద్వారా దాని శైలీకృత అభివృద్ధిని వివరించింది. మహాయాన మరియు వజ్రయాన సంప్రదాయాలలో బోధిసత్వాలు, పంచతథాగతాలు మరియు ఇష్టదేవతల ఐకానోగ్రఫీ ఆధ్యాత్మిక మరియు కళాత్మక అనుభవాన్ని సుసంపన్నం చేసింది.

గంభీరమైన సందర్భానికి ఉత్సాహాన్ని జోడించి థాంగ్కా గ్యాలరీ, ఇక్కడ భవచక్ర (జీవిత చక్రం)తో సహా అద్భుతమైన స్క్రోల్ పెయింటింగ్‌లు ప్రేక్షకులను ఆకర్షించాయి. ఈ భక్తి కళాకృతులలో ప్రతిబింబించే ప్రతీకవాదం మరియు ధ్యాన విలువ యొక్క లోతు పట్ల మంత్రులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

వేడుకను ముగించి, సందర్శకులు – యువకులు మరియు పెద్దలు – ప్రార్థన జెండా తయారీ, బౌద్ధ ఐకానోగ్రఫీ అభ్యాసం, థాంగ్కా కలరింగ్ షీట్లు, సెల్ఫీ బూత్‌లు, మినియేచర్ బుద్ధ క్రాఫ్టింగ్ మరియు బౌద్ధ చలనచిత్ర ప్రదర్శనలు వంటి కార్యకలాపాలను కలిగి ఉన్న ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు మరియు DIY కౌంటర్లలో పాల్గొన్నారు.

ఈ అత్యంత పవిత్రమైన రోజున బుద్ధుని శాశ్వత వారసత్వం మరియు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిస్తూ, బుద్ధ గ్యాలరీ రోజంతా ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంది.

# అత్యవసర, ప్రమాద సమయంలో అప్రమత్తంగా ఉండాలి.. కలెక్టర్ స్వప్నిల్ దినకర్

శ్రీకాకుళం, మే 13: అత్యవసర, ప్రమాద సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్టీసీ కాంప్లెక్స్ లో మంగళవారం రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎపి స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్, తదితర శాఖలు సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈసందర్భంగా



ఆయన మాట్లాడుతూ? జిల్లాలో ఉగ్రవాదులు, బాంబు పేలుడు, ఇతర దేశాల నుండి దాడి జరిగితే ఏమి చేయాలనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కలెక్టరేట్ లో ఉన్న కంట్రోల్ రూంకు ప్రమాదంపై కలెక్టరేట్ కు సమాచారం ఇస్తే అక్కడి నుండి పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ, సివిల్ డిఫెన్స్, ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్, తదితర శాఖలు ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.

జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే ఆమదాలవలస, పలాస రైల్వే స్టేషన్ లో ప్రజలకు అత్యవసర, విపత్కర పరిస్థితుల్లో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు ఏ విధంగా స్వీయ రక్షణ పొందడం, పోలీసు, రెవిన్యూ, అగ్ని మాపక శాఖల వంటి ప్రభుత్వ విభాగాలు సహాయక చర్యలు చేపడతాయని ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ సివిల్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ లో ఉగ్రవాదుల దాడులు, పేలుడు పదార్థాలు ఉన్నాయని సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న కంట్రోల్ రూమ్ కి వచ్చిన సమాచారం మేరకు జిల్లాలో వివిధ విభాగాలు ఏ విధంగా తక్షణ స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని ప్రజల రక్షణ, నియంత్రణ చర్యలు ఏ విధంగా తీసుకోవడం జరుగుతుందని ఈ సివిల్ మాక్ డ్రిల్ రూపంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, డిఎస్పీ సిహెచ్ వివేకానంద, ఎఆర్ డిఎస్పీ శేషాద్రి, జిల్లా అగ్నిమాపక అధికారి మోహన రావు, ఆర్టీసీ ఆర్ఎం విజయ్ కుమార్, ఎపి స్టేట్ ఆర్డీ ఎఫ్, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, తదితర శాఖలు మాక్ డ్రిల్ లో పాల్గొన్నాయి.

# ఉమ్మడి నల్లగొండలో సజావుగా పాలీసెట్.. 9,625 మంది విద్యార్థులు హాజరు

నల్గొండ, మే 13:పాలిటెక్నిక్ డిప్లొమో కోర్సులో ప్రవేశానికి తెలంగాణ సాంకేతిక విద్య మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీ పాలిసెట్- 2025 ప్రవేశ పరీక్ష మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 25 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు.

నల్లగొండ జిల్లాలో పరీక్షల జిల్లా కో ఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సీ హెచ్ నరసింహారావు పరీక్షలను పర్యవేక్షించారు. సూర్యాపేట జిల్లాలో జిల్లా కో ఆర్డినేటర్, ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సుజాత, యాదగిరిగుట్ట జిల్లాలో జరిగిన పరీక్షలను జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

విద్యార్థుల హాజరు..

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 11 పరీక్ష కేంద్రాలలో 5,203 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4,750 హాజరయ్యారు. 480 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. వీరిలో 2,501 మంది బాలికలకు గాను 2,278 మంది, 2,702 బాలురకు గాను 2,472 మంది హాజరయ్యారు.

సూర్యాపేట జిల్లాలో ఏర్పాటు చేసిన ఏడు పరీక్ష కేంద్రాల్లో 2,798 మంది విద్యార్థులకు 2,590 విద్యార్థులు హాజరు కాగా 208 మంది గైర్హాజరయ్యారు. వీరిలో 1,362 మంది బాలికలకు 1,260 మంది, 1,436 బాలురకు 1,330 మంది హాజరయ్యారు.

యాదగిరిగుట్ట జిల్లాలో యాదగిరిగుట్టలో రెండు, భువనగిరిలో నాలుగు కేంద్రాల్లో 1,754 మంది విద్యార్థులకు గాను 1,664 మంది విద్యార్థులు హాజరుకాగా 90 మంది గైర్హాజరయ్యారు. వీరిలో 844 మంది బాలికలకు 794 మంది, 910 బాలురకు 870 మంది హాజరయ్యారు.

# వైభవంగా శివాలయం వార్షికోత్సవం శివపార్వతుల కల్యాణోత్సవ వేడుకలు

కరీంనగర్, మే 13 : కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ల శివాలయంలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం కమనీయంగా రమణీయంగా కనుల పండువగా జరిగింది. స్వామి వార్లకు మహిళలు సారే చీర ఒడిబియ్యం నైవేద్యాలు సమర్పించారు.కల్యాణ మహోత్సవంలో భక్తులు కట్న కానుకలు సమర్పించుకున్నారు. అర్చక పూజారి సాంబమూర్తి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అటికం శంకర్ , దాసరి లావణ్య, మాజీ ఎంపీటీసీ రావి సదానందం, వివిధ గ్రామాల భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి : పెద్దబోయిన సతీశ్

ఖమ్మం, మే 13: ప్రభుత్వ రంగ పరిశ్రమలను రక్షించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ రీజియన్ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన సతీశ్, జిల్లా ఉపాధ్యక్షుడు వై.గోపాలరావు కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ మేరకు నాయకులు మంగళవారం దేశవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్‌ను వివిధ కార్మిక అడ్డాల్లో ఆవిష్కరించి మాట్లాడారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని తదితర డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఈ సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొనాలని కోరారు.

దేశంలో బీజేపీ, నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకుందని దుయ్యబట్టారు.

బడా పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకులు తదితర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కృష్ణ, చంద్రకళ, సంధ్య, పోశం, దేవి, గంగ, మంగ, భగవాన్, జవహర్ లాల్, సునీత, విజయ్, శిరీష, నరసమ్మ, రమణ పాల్గొన్నారు.

# విద్యుత్ అభివృద్ధి పనుల్లో మునుగోడును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోండి : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



నల్గొండ, మే 13: విద్యుత్ సమస్యల పరిష్కారంలో మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎన్‌సీపీడీసీఎల్ సీఎండీ ముషారఫ్‌ను కోరారు. మంగళవారం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న విద్యుత్ సమస్యలను ముఖ్య నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని టీజీ ఎస్పీడీసీఎల్ రాష్ట్ర కార్యాలయంలో సీఎండీ ముషారఫ్‌ను కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లో ఓల్టేజి సమస్య, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల కేటాయింపు, అదనపు సబ్ స్టేషన్ల నిర్మాణం, లూజు లైన్ల సమస్యలు, గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల తొలగింపు సమస్యలను సీఎండీ ముషారఫ్ అలాగే యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సావధానంగా విన్న సీఎండీ ముషారఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న యాదాద్రి, నల్లగొండ జిల్లాల విద్యుత్ అధికారులను ఆదేశించారు.

నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంట్ ఇచ్చే విధంగా రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ శాఖలో సమూలమైన సంస్కరణలు తీసుకొస్తుందని, ఆ సంస్కరణలు మొదట మునుగోడు నియోజకవర్గం నుండే మొదలుపెట్టాలని, మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని విద్యుత్ అభివృద్ధి పనులు చేయాలని సీఎండీని ఎమ్మెల్యే కోరారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న కరెంట్ సమస్యలు పరిష్కరించడానికి రూ.34 కోట్లు అవసరమవుతున్నాయని, ప్రత్యేక దృష్టితో ఈ నిధులు మంజూరు చేయాలని సీఎండీకి వినతి పత్రం అందజేశారు. విద్యుత్ శాఖలో పనిచేసే అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజలను వేధించి డబ్బులు వసూలు చేస్తున్న విషయాలు తన దృష్టికి వచ్చాయని, దీనివల్ల ప్రజా ప్రతినిధులుగా తమకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. దయచేసి ఎవరైతే అవినీతి పాల్పడుతున్నారో వారిపైన కఠిన చర్యలు తీసుకుని స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎండీని కోరారు.

ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. మునుగోడు పైన ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. వ్యవసాయ పొలాల మధ్యన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్పిస్తామని, వాటి ఎత్తు కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అగ్రికల్చర్ డీపీఆర్ లకు ఏబీ స్విచ్‌లు మొత్తం పెంచుతామని, మే నుండి జూన్ మధ్యలో ఏబీ స్విచ్‌లు మొత్తం రిపేర్ చేయాలని అక్కడే ఉన్న అధికారులను సీఎండీ ఆదేశించారు.

# ఘనంగా లక్ష్మీనరసింహస్వామి పెద్ద రథోత్సవం



మహబూబ్‌నగర్, మే 13: నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున స్వామివారి పెద్ద రథోత్సవం కార్యక్రమం వైభవంగా సాగింది. ఈ సందర్భంగా భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి పెద్ద రథాన్ని లాగారు. గోవింద నామస్మరణతో బైరాపూర్ గ్రామం మార్మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవ వేడుకల్లో ఎలాంటి అపశృతి చోటు చేసుకోకుండా వెల్దండ పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జగన్మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదయ్య, బిజెపి నాయకులు శేఖర్ రెడ్డి, జూలూరు బాలస్వామి, జంగయ్య యాదవ్, మోహన్ రెడ్డి, శ్రీనివాస చారి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ ఆలయ అర్చకులు నరహరి శర్మ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ సుందరీమణుల యాదాద్రి పర్యటనకు ఏర్పాట్లు



యాదగిరిగుట్ట, మే 13 : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకునేందుకు ఈ నెల 15న (గురువారం) మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే ప్రపంచ సుందరీమణులు రానున్నట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గురువారం సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు వారు స్వామివారిని దర్శించుకోనున్నట్లు వెల్లడించారు. మంగళవారం యాదగిరిగుట్ట ఆలయ ప్రాంతాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులతో సమీక్ష జరిపి పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు రాకుండా చూడాలన్నారు.

అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ సుందరీమణులు కొండపైన వీవీఐపీ అతిథి గృహం నుంచి అఖండ దీపారాధనలో పాల్గొని, తూర్పు రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనం ఉంటుందని తెలిపారు. దేవస్థాన టూరిజానికి ఇది ఒక మంచి అవకాశమన్నారు. ప్రపంచ సుందరీమణుల పర్యటనతో యాదగిరిగుట్ట ఆలయం ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఈఓ వెంకటరావు, డీఈఓ దోర్బల భాస్కరశర్మ, ఈఈలు వూడెపు రామారావు, దయాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి తాసీల్దార్ దేశ్యా పాల్గొన్నారు.

# జగ్గారెడ్డిపై ఆరోపణలపై రెండు రోజులు సమయం ఇస్తున్నాం చర్చకు సిద్ధం కావాలి

**-సంగారెడ్డి కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ సవాల్**



సంగారెడ్డి మే 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్: మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని జగ్గారెడ్డికి ఈటెలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, సంగా రెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి విషయంలో అదేవిధంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సమయంలో జరిగిన యుద్ధం వాతావరణంపై వివరించడం జరిగిందన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రంగా తీవిమరిశ్ంచడం జరిగిందని తెలిపారు. దానిని ఖండించిన తమ నాయకుడు జగ్గారెడ్డి పై కొంతమంది ఈటెల రాజేందర్ చెంచాలు అవగాహన రైతంగా ఇస్తానుసారంగా మాట్లాడడం సరికాదని తెలిపారు. జగ్గారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేయడం వారి స్థాయికి తగదని వివరించారు. జగ్గారెడ్డి చేస్తున్న ప్రజాసేవ జిల్లాలోని కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. ఈటల రాజేందర్ కమ్యూనిస్టు సిద్ధాంతాలతో రాజకీయాల్లో వచ్చిన ఆయన పార్టీలు ఎందుకు మారడం జరిగిందో బహిరంగంగా చెప్పాలని తెలిపారు. అదే మాదిరిగా టిఆర్ఎస్ పార్టీలో ఆయనని కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేశారు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని వివరించారు. ఈ విషయం తమ నాయకుడు జగ్గారెడ్డి పై విమర్శలు చేస్తున్న చెంచాలకు తెలియదా అని ప్రశ్నించారు. తన అక్రమార్జన లను కాపాడుకోవడానికి కోసమే ఈటల రాజకీయాలు చేస్తున్నారని అది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. నిరుపేదల రైతుల భూములను కాజేసిన చరిత్ర ఈటెలదని తెలిపారు. బిజెపి పార్టీలో ఆయనకు సరైన గుర్తింపు లేకపోవడంతో తన ఉనికిని కాపాడడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. మొదట తమ నేత జగ్గారెడ్డి పై విమర్శలు మొదట ఈటల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. ఈటల కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తమ నాయకుడు జగ్గారెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్నాడని తెలిపారు. డబ్బుల కోసం, అధికారం కోసం అని ఎప్పుడు పాకలాడలేదని వివరించారు. నిరుపేదల కోసం ఆయన జీవితాన్ని దారబోస్తున్నారని తెలిపారు. అప్పులు చేసి మరి ప్రజలకు సేవ చేస్తున్నారని సంగతి ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. అలాంటి నాయకుని పై అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈటెల చెంచాలు చేసిన ఆరోపణలపై తాము బహిరంగ చర్చకు సిద్ధమన్నారు.

మీ నాయకుడు ఈటల రాజేందర్ ను తీసుకొని వస్తే పటాన్ చెరు లో అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చకు తమ సిద్ధమని తెలిపారు. జగ్గారెడ్డి పై ఆరోపణలు చేసిన రాజేందర్ చెంచాలకు రెండు రోజులు సమయం ఇస్తామని చర్చకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా సంగారెడ్డి ప్రజలకు సేవలు అందించిన జగ్గారెడ్డిని విమర్శించే ముందు మీ స్థాయిని ఒక్కసారి చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, నాయకులు అక్కలి శ్రీనివాస్, జగన్, రామ్ రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు

# మహిళల్ని వేధించిన వారందరి పేర్లు బ్లూబుక్‌లో రాస్తాం : మాజీ మంత్రి ఆర్ కె రోజా

అమరావతి మే 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పోలీసులు, సోషల్ మీడియా ద్వారా టిడిపి ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తోందని మాజీ మంత్రి ఆర్ కె రోజా విమర్శించారు. ఎపిలో నారావారి నరకాసుర పాలన సాగుతోందని అన్నారు. ఈ సందర్భంగా రోజా మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సిపి నేతలు, మహిళలపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెడ్ బుక్ తో రెచ్చిపోతున్న వారికి అంబేడ్కర్ రాజ్యాంగంతో శిక్ష అమలు జరుగుతుందని చెప్పారు. కేసులు, వేధింపులకు భయపడాల్సిన అవసరం లేదని, మహిళల్ని వేధించిన వారందరి పేర్లు బ్లూ బుక్ లో రాస్తామని హెచ్చరించారు. తప్పుడు కేసులు పెట్టినవాళ్లకు వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి 2.0 లో వడ్డీతో సహా చెల్లిస్తామని రోజా పేర్కొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి శాశ్వతంగా తరిమికొడదాం..

హైదరాబాద్, మే 13:యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు వారిని ఓ కంట కనిపెడుతూ ఉండాలని యూసుఫ్‌గూడా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి శాశ్వతంగా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (ఊఆూఅ), హైదరాబాద్ సిటీ పోలీస్ సమ్యుక్తాధ్వర్యంలో డ్రగ్స్ అవేర్ నెస్ ప్రోగ్రాం నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి మాట్లాడుతూ.. బాల్యంలోనే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. తలిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పరిశీలిస్తూ చెడు అలవాట్లకు గురికాకుండా, మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ యూసీడీ, డీపీఓ వెంకట కిషన్ రావు, హెచ్‌సీఎస్సీ ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ, వలంటీర్లు రవి శంకర్, శిరీష రెడ్డి, క్యూర్ ట్రైనర్లు ఎస్.సుధాకర్, మధుసూదన్ రెడ్డి, మహిళా సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పదకొండేండ్లుగా కార్మిక, ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న బీజేపీ సర్కార్: సీఐటీయూ

హైదరాబాద్, మే 13: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదకొండు ఏండ్లుగా కార్మిక, ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నదని సీఐటీయూ (అమెజ) నాయకులు విమర్శించారు. చైతన్యపురిలోని సిఐటీయూ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులు సమావేశం జరిగింది. సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎం చంద్రమోహన్, రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, జీహెచ్‌ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పదకొండు సంవత్సరాలుగా కార్మిక, ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు.

జాతీయ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్, ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై పెను భారం మోపుతున్నదని విమర్శించారు. కార్మిక, ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదం మోపి, పౌరులు ప్రాథమిక హక్కులకు సైతం కేంద్రం పాత్రరేస్తున్నదని చెప్పారు. ఉపాధి, నిరుద్యోగ, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను మరింత త్రీవరూపం దాల్చాయన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ కాంట్రాక్టర్లు, కార్మికులకు వేతనాలు పర్మినెంట్ చేసి రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

జీహెచ్‌ఎంసీ కార్మికులకు అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టర్ల ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని హైకోర్టు ఆదేశాల ప్రకారం పర్మినెంట్ చేయాలన్నారు. అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని, మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హయత్‌నగర్ సర్కిల్ నాయకులు కృష్ణయ్య, సరూర్‌నగర్ సర్కిల్ నాయకులు రాములు మల్లేష్, మున్సిపల్ కార్మికులు పద్మ, నవనీత, గీత, అరుణ, సరస్వతి, సంతోష, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి : కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్, మే 13: రైతులు పంటల సాగులో భాగంగా ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని, మోతాదుకు మించి వాడకూడదు అని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిసన్న గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయన, పురుగు మందులను విచక్షణ రహితంగా వాడకూడద న్నారు.

నీటిని ఆదా చేసుకోవడంతో పాటు పంట వైవిధ్యాన్ని పాటించాలని, నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని, విత్తన రసీదులను భద్రపరచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. రైతులు పంటల సాగులో భాగంగా సమస్యలు వచ్చినప్పుడు వ్యవసాయ శాఖఅధికారులతో పాటు శాస్త్రవేత్తలను సంప్రదించి వారి సలహాలు సూచనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ్ కుమార్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ చౌహాన్, కె.వికె శాస్త్రవేత్తలు డాక్టర్ కే రాజశేఖర్, డాక్టర్ డి మోహన్ దాస్ పాల్ పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో కిల్లర్ టైగర్ ..!

**-చంద్రపూర్ జిల్లాలో హడలెత్తిస్తున్న బెబ్బులి!**
**-4 రోజుల్లో ఐదుగురు మృతి..**
**-తునికాకు సేకరణకు నిషేధాజ్ఞలు**

ఆదిలాబాద్, మే 13: కొమురం భీం జిల్లా సరిహద్దులోని మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాలో బెబ్బులి వరుస దాడులు ఆదివాసి గూడెల్లో హడలెత్తిస్తున్నాయి. వేసవిలో తునికాకు సేకరణకు అడవుల్లోకి వెళ్లే కూలీలపై పెద్ద పులులు పంజా విసురుతూ పొట్టన పెట్టుకుంటున్నాయి. తునికాకు సేకరించేందుకు పేద కూలీలు వెళ్లిన క్రమంలో రెండు రోజుల్లోనే పెద్దపులి నలుగురిని హతమార్చింది. ఇదే టైగర్ తాజాగా సోమవారం మరో మహిళ ప్రాణాలను బలిగొనడం కలకలం రేపింది. పెద్దపులుల వరుస దాడులు అటు అటవీ అధికారుల్లో, ఇటు ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

చంద్రపూర్ జిల్లా మూల్ తాలూకాలోని బదూరణ గ్రామానికి చెందిన భూమిక బెందరే(28 ) అనే మహిళ సోమవారం ఉదయం భర్త ఉదయ్, ఆమె తల్లిదండ్రులు, గ్రామస్థులతో కలిసి సమీపంలోని అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణకు వెళ్లింది. ఆకు సేకరిస్తున్న క్రమంలో హఠాత్తుగా పులి ఆమెపై దాడిచేసింది. ఆమె కేకలు వేయడంతో వెంటనే ఇతరులు అప్రమత్తమై పరుగెత్తుకు వెళ్లడంతో అప్పటికే ఆమె పులి దాడిలో మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న అటవీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని శవ పరీక్షల నిమిత్తం మూల్ పట్టణానికి తరలించారు.

నాలుగు రోజుల్లోనే ఐదుగురిపై పంజా..

పులుల దాడిలో ఈనెల 10న చంద్రాపూర్ జిల్లా సిందెవాహి తాలూకా మెండ మాల గ్రామానికి చెందిన కూలీలు తునికాకు సేకరణకు వెళ్లారు. సాయంత్రం వరకు వారు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు, గ్రామస్తులు ఆచూకీ కోసం గాలించారు. అయితే చార్గావ్ అటవీ క్షేత్ర పరిధిలో ఓ చెరువు సమీపంలో కాంత చౌదరి (65), శుభాంగి చౌదరి (28), రేఖాసిండే (51) ముగ్గురు కూలీల మృతదేహాలను అటవీ సిబ్బంది గుర్తించారు. కాగా మరుసటి రోజు ఈనెల 11న మూల్ తాలుకా నాగోడ గ్రామానికి చెందిన విమల షిండే (64) అనే మహిళ తునికాకు సేకరణకు వెళ్లి పెద్ద పులి దాడిలో మృత్యువాత పడింది. వరుసగా నాలుగు రోజుల్లో ఐదుగురు తునికాకు కూలీలు మృతిచెందిన ఘటన తెలంగాణ సరిహద్దు అటవీ శివారులతో పాటు చంద్రాపూర్, బల్లార్షా జిల్లాల్లో భయాందోళనకు గురిచేస్తుంది.

తునికాకు సేకరణకు అడవుల్లోకి వెళ్ళకండి..

ఎండాకాలంలో ప్రభుత్వానికి అధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే తునికాకు (బీడీ ఆకు) సేకరణను మహారాష్ట్ర అటవీశాఖ నిలిపివేసింది. చంద్రాపూర్ బల్లార్షా సరిహద్దుల్లో పెద్దపులుల దాడుల నేపథ్యంలో కొద్ది రోజులపాటు తునికాకు సేకరణ నిలిపివేశామని, కూలీలు అటవీ ప్రాంతాలకు వెళ్ళొద్దని అటవీ శాఖ అధికారులు తెలిపారు. పెద్ద పులుల సంచారం వరుస దాడుల నేపథ్యంలో సరిహద్దు అటవీ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయం గుప్పిట్లో కాలం వెళ్లదీస్తున్నారు.

# నేరేడిగొండలో పిల్లల పార్కును ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, మే 13:చిన్ననాటి నుండి వ్యాయామ లక్షణం అలవర్చుకోవడం ఉత్తమ లక్షణమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం నేరేడిగొండ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా చిన్నపిల్లల పార్కును అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్‌తో కలిసి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ లో నివసించే పిల్లలు, బయటి విద్యార్థులు ఈ చిల్డ్రన్ పార్కులో ప్రతిరోజు ఆటలు ఆడుతూ, వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలన్నారు.

అనంతరం ఎస్పీ పిల్లలతో సంభాషిస్తూ విద్యపై ఆసక్తిని పెంపొందించుకుంటూ ఆటలను సైతం ఆడుతూ జీవితాన్ని సంతోషంగా గుడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా సీఐ భీమేష్, ఎస్ఐ ఎల్ శ్రీకాంత్, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాల్వాయి చెన్నారెడ్డికి ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ పరామర్శ

నల్గొండ, మే 13: నల్లగొండ జిల్లా మునుగోడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డికి వారం రోజుల క్రితం మోకాలి శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలిసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మంగళవారం మునుగోడు పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి చెన్నారెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చందూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, జంగిలి నాగరాజు, పాల్గొన్నారు.

# పొల్లాచి లైంగిక వేధింపుల కేసు.. 9 మందికి జీవిత ఖైదు

చెన్నై మే 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తమిళనాడులోని పొల్లాచి లైంగిక వేధింపుల కేసులో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. తీర్పు కోసం ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న బాధితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను దోషులుగా నిర్ధారించిన కోయంబత్తూరు మహిళా ప్రత్యేక కోర్టు.. వారికి జీవిత ఖైదు విధించింది. బాధిత మహిళలకు రూ.85 లక్షల పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. 2019 కేసులో ఈ ముఠా మహిళలను స్నేహం పేరుతో ప్రలోభపెట్టి లైంగిక వేధింపులకు గురిచేసి బ్లాక్‌మెయిల్ చేసింది. ఓ బాధితురాలు దొంగతనం ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత ఈ కేసు మొదట వెలుగులోకి వచ్చింది. దర్యాప్తు సమయంలో పోలీసులు లైంగిక వేధింపుల ఘటనలను గుర్తించారు. తర్వాత లైంగిక దాడుల వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడంతో తమిళనాడు అంతటా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది, అప్పటి పాలక ంఎంఆఓఐపై నిరసనలు, రాజకీయ వ్యతిరేకతకు దారితీసింది. ఆఓఐ, ఇతర ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ర్యాలీ చేసి, మహిళల భద్రతను కాపాడటానికి న్యాయం, వ్యవస్థాగత సంస్కరణల కోసం పిలుపునిచ్చాయి. ప్రారంభంలో ఈ కేసును క్రైమ్ బ్రాంచ్, క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (అః-అఎఆ) దర్యాప్తు చేసింది. తరువాత తీవ్రమైన ప్రజా ఒత్తిడితో ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (అఃఎ)కి బదిలీ చేశారు. అప్పటి నుంచి ఆరేళ్లుగా ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న సిబిఐ.. అన్ని ఆధారాలను సేకరించి కోర్టుకు సమర్పించారు. దీంతో మహిళా కోర్టు జడ్జీ జస్టిస్ నందిని దేవి.. నిందితులుగా ఉన్న తిరునావుకరసు, శబరీషన్, వసంత కుమార్, సతీష్, మణివన్నన్, హరన్‌పాల్, బాబు, ఆరులనాథం, అరుణ్ కుమార్ లను భారత శిక్షాస్మృతిలోని బహుళ సెక్షన్ల కింద దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు విధించింది.

# ధాన్య రాశులపై రైతన్నల ఆత్మహత్యలు.. అందాల రాశుల వీక్షణంలో రేవంత్



హైదరాబాద్, మే 13: ఒకవైపు దేశం కోసం మనవాళ్లు యుద్ధం చేస్తుంటే.. మరోవైపు రైతులు తమ పంట అమ్ముకోవడానికి మరో యుద్ధం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ధాన్యం రాశులను గాలికి వదిలేసి అందాల రాసుల చుట్టూ సీఎం తిరుగుతున్నారు అని ఎద్దేవా చేశారు. రైతుల దగ్గర పంటను కొనడం లేదు.. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగకుండా జాప్యం చేస్తున్నారు.. రైతులకు 4 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి పడింది.. రైతు పెట్టుబడి సాయం అందించడంలో కూడా జాప్యం కొనసాగుతుందని హరీశ్ రావు అన్నారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రైతుల ధాన్యంలో తరుగు తీయమని సీఎం అసెంబ్లీ సాక్షిగా చెప్పారని హరీశ్ రావు గుర్తు చేశారు. కానీ, క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఓ రైతు ఆత్మహత్యయత్నం చేసుకున్నారు.. నిన్న మహబూబాబాద్ జిల్లాల్లో కిషన్ అనే రైతు చనిపోయారు.. ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులు ఎండ దెబ్బతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి సహజ మరణాలు కావు.. ప్రభుత్వం చేసిన హత్యలు అంటూ మండిపడ్డారు. ప్రభుత్వం ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సీఎం సెక్రటేరియట్ ముఖం చూడట్లేదు.. ఉంటే జూబ్లీహిల్స్ పాలస్ లో.. లేకుంటే కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వెళ్లి అందాల పోటీలపై రివ్యూ చేస్తున్నారు.. ఈ సీఎంకు అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద ఎందుకు లేదు అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.

ఇక, ఢిల్లీకి వెళితే అప్పు పుట్టట్లేదని సీఎం రేవంత్ అంటున్నారని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు పేర్కొన్నారు. పాకిస్థాన్ కు అయినా అప్పు పుడుతుంది కానీ, మన సీఎంకు అప్పు ఇవ్వట్లేదు అని సెటైర్లు వేశారు. నా మీద వచ్చే ఆరోపణల మీద పోలీస్ కంప్లైంట్ ఇచ్చామని చెప్పారు.

# సీబీఎస్ఈ 12, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులకు ప్రధాని అభినందన

న్యూఢిల్లీ, మే 13:సీబీఎస్ఈ పన్నెండు, పదో తరగతుల పరీక్షల్లో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరినీ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందించారు. “మీ సంకల్పం, క్రమశిక్షణ, కృషి ఫలితమిది. మీ విజయానికి దోహదపడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులందరి పాత్రనూ గుర్తించాల్సిన రోజు కూడా ఇది” అని శ్రీ మోదీ అన్నారు.

‘‘మార్కులపట్ల కొద్దిగా నిరుత్సాహంగా ఉన్నవారికి నేను చెప్తున్నా: పరీక్షలొక్కటే మీ సామర్థ్యానికి కొలమానం కాదు. మీ ప్రయాణం చాలా పెద్దది. మీ శక్తి మార్కులకు అతీతమైనది. మీరు మున్ముందు గొప్ప విజయాలు సాధించబోతున్నారు. ఆత్మవిశ్వాసంతో ఉండండి, ఉత్సాహంగా ఉండండి’’ అని ప్రధానమంత్రి శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

సీబీఎస్ఈ 12, 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు! మీ సంకల్పం, క్రమశిక్షణ, కృషికి ఫలితమిది. మీ ఈ విజయానికి దోహదపడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులందరి పాత్రను నేడు మీరు గుర్తించాలి.

రాబోయే అన్ని అవకాశాలలో పరీక్షలు రాసేవారు గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను!

# సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదు.. మంత్రి సీతక్క




జన్నారం, మే13: కుల సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదని జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీల మూడు రోజుల శిక్షణ ముగింపు మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో మంగళవారం నిర్వహించగా, ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాదిగా ఆదివాసులు కుల, సంప్రదాయ కట్టుబాట్లకు కట్టుబడి ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల హక్కుల కోసం పోరాడు తుందని, కాంగ్రెస్ తోనే అన్ని సాధ్యమై తాయని ఆమె చెప్పారు. అనాదిగా ఆదివాసీలు అడవుల్లో ఉంటూ ఆచార కట్టుబాట్లతో మెలుగుతున్నారని ఆమె తెలిపారు.

బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాలరాస్తుందని, ఆర్ఎస్ఎస్ మను ధర్మాన్ని నమ్ముతుందని, ఆదివాసీలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నమ్ముతారని ఆమె చెప్పారు. ఆదివాసీలను విద్యా, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువస్తూ చైతన్య పరుస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ జాతీయ కన్వీనర్ కొప్పు రాజు, ట్రైకార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఏఐసీసీ జాతీయ కన్వీనర్ రాహుల్ బాల్, ప్రోగ్రాం ఇన్చార్జి రానాప్రతాప్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్, మాణిక్యం, పార్టీ సీనియర్ నేతలు జి.మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, ఎం.రాజశేఖర్, ఎస్పీరెడ్డి, అజ్మీర నందునాయక్, పాల్గొన్నారు.

# గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని వృద్ధుడి మృతి

మహబూబాబాద్, మే 13:(నేటినిజం ప్రతినిధి): గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని అస్వస్థతకు గురై వృద్ధుడు మృతిచెందిన ఘటన మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండాకు చెందిన జాటోత్ లక్ష్మణ్(68) కొత్త తండాలో దుర్గా మాత పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చాడు. భోజనం చేసే క్రమంలో ఎముక ముక్క గొంతులో ఇరుక్కోవడంతో హుటాహుటిన ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న సమయంలో మృతిచెందాడు. లక్ష్మణ్ మృతితో డీసీ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు.. ఇద్దరు అరెస్ట్



నల్గొండ, మే 13:ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురి వద్ద డబ్బులు వసూలు చేసిన ఇద్దరు వ్యక్తులను నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శివరాం రెడ్డి వివరాలు వెల్లడించారు. నల్లగొండ పట్టణంలోని పద్మానగర్‌కు చెందిన మహమ్మద్ నజీర్ (ఏ1), నల్లగొండ పట్టణంలోని ఓల్డ్ సిటీకి చెందిన గాజుల జ్యోతి (ఏ2) కొంతకాలంగా నిరుద్యోగ మహిళలకు జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ స్వీపర్, అటెండర్ ఉద్యోగాలు ఇప్పిసామంటూ ఒక్కొక్కరి నుండి రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేల చొప్పున వసూలు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో తిప్పర్తి మండలం ఇండ్లూరుకు చెందిన ఏపూరి హెప్సిబా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టగా పలు విషయాలు వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు. తిప్పర్తి, మాడుగులపల్లి, నల్లగొండ మండలాలకు చెందిన మొత్తం 31 మంది బాధితుల నుండి రూ.10.32 లక్షలను వసూలు చేసినట్లుగా తేలిందన్నారు. వీరిపైన తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో 4, నల్లగొండ వన్ టౌన్ లో 3 కేసులు నమోదైనట్లు చెప్పారు. నిందితుల వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్, రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసును ఎస్పీ శరత్‌చంద్ర ఆదేశాల మేరకు త్వరితగతిన చేదించిన శాలిగౌరారం సీఐ కొండల్, ఎస్ఐ సాయి ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సతీశ్, రాజీవ్, సురేశ్ పాల్గొన్నారు.

# దాక్షిణాత్య ప్రపథమ వాగ్గేయకారుడు అన్నమయ్య

## -శాంతా బయోటిక్ అధినేత, పద్మభూషణ్ డా.కేఐ వరప్రసాద్‌రెడ్డి

## -రవీంద్రభారతిలో ఘనంగా అన్నమయ్య జయంతి వేడుకలు



హైదరాబాద్, మే 13: పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్య 617వ జయంతి ఉత్సవాలు శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. తెలుగుపాటకు, వచన కవిత్వ వైభవానికి అన్నమయ్య పాత్ర ఎనలేనిదని వక్తలు కొనియాడారు. ముఖ్య అతిథులుగా శాంతా బయోటిక్ అధినేత పద్మభూషణ్ డా.కేఐ వరప్రసాద్‌రెడ్డి, వ్యాఖ్యాన విశారద వెంకట్ గరికపాటి హాజరయ్యారు.

అనంతరం 'శ్రీ రామాభిరాం, రాజీవ నేత్రాయ రాఘవాయ' వ్యాఖ్యాన గ్రంథాలను ఆవిష్కరించారు. వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. దాక్షిణాత్య ప్రపథమ వాగ్గేయకారుడైన అన్నమయ్య సంకీర్తనల సాహితి విలువలను జనబాహుళ్యంలోనికి తీసుకువెళ్లడానికి వెంకట్ గరికపాటి చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. మరోక ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ పీ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.. అద్భుతమైన అన్నమయ్య సంకీర్తనల సారాన్ని పంచుతున్న వెంకట్ గరికపాటి ధన్యజీవి అని, తమ బ్యాంకులో ఉన్నతాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, బహుళ సంఖ్యలో గ్రంథాలను రాయడం గర్వకారణమైన విషయమన్నారు.

సభాధ్యక్షత వహించిన ప్రముఖ భాషావేత్త, తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా.ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ.. అన్నమయ్య అపూరూపమైన సంకీర్తనలను స్రృజించి, వాటిని తెలుగు వారికి వారసత్వ సంపదగా ప్రసాదించారని తెలిపారు. తాళ్లపాక పద సాహిత్య విశ్లేషకుడు వెంకట్ గరికపాటి ఆధ్వర్యంలోవిఖ్యాత సంగీత దర్శకులు శ్రీ రామాచారి బృందంచే అన్నమయ్య సంకర్తీన వైజయంతి పేరిట జరిగిన వ్యాఖ్యాన సహిత బృందగాన గాత్ర గోష్టి రసజ్ఞ ప్రేక్షకులను ఆకట్టుకుంది.

యువ గాయనీగాయకులు శ్రీమన్నారాణ (బౌళి) జగతి వైశాఖ శుద్ద చతుర్ధశి(బౌళి) ఆడరో పాడరో అప్పరో గణము (రామక్రియ) వంటి సంకీర్తనలను మధురాతి మధురంగా ఆలపించారు. ప్రతి సంకీర్తనకు వెంకట్ గరికపాటి ఈన విపుల విశ్లేషణను అందించారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, చిలుకూరి దేవాలయ ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్, శ్రీరామ సంస్థ స్థాపన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డుప్లికేట్ ఓటర్ ఐడీకార్డుల సమస్యను పరిష్కరించాం: ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, మే 13:కేంద్ర ఎన్నికల సంఘంఇవాళ కీలక ప్రకటన చేసింది. ఎపిక్ నెంబర్లు.. ఓటరు ఐడీ నెంబర్లకు చెందిన 20 ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించినట్లు ఈసీఐ తెలిపింది. డూప్లికేట్ ఓటర్ ఐడెంటిటీ కార్డు నెంబర్ల సమస్యను పరిష్కరించినట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నది. 2005 నుంచి వివిధ రాష్ట్రాలు.. ఓవర్‌లాపింగ్ ఆల్ఫాన్యూమరిక్ సిరీస్‌ను వాడుతోంది.

దీని వల్ల ఆ సమస్య ఉత్పన్నమైనట్లు ఈసీ చెప్పింది. అయితే దేశవ్యాప్తంగా సుమారు 99 కోట్ల ఓటర్ల ఐడీ కార్డులను వెరిఫికేషన్ చేశామన్నారు. వీటిల్లో చాలా తక్కువ సంఖ్యలో డూప్లికేట్ ఓటర్ ఐడీ కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. అయితే ఆ కేసులన్నీ వాస్తవమైనవే అని, ఆ ఓటర్లకు అందరికీ కొత్త, విశిష్టమైన ఎపిక్ నెంబర్లతో ఐడీలు జారీ చేసినట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నది. డూప్లికేట్ ఓటరు ఐడీ కార్డులతో ఓటింగ్‌లో ఎటువంటి సమస్య రాలేదని ఈసీ చెప్పింది. ఎందుకంటే సంబంధింత పోలింగ్ స్టేషన్‌లోనే ఓట్లు వేయడం వల్ల సమస్య రాలేదన్నది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## -పలు అంశాలను ముఖ్యమంత్రితో చర్చించిన ప్రభుత్వ విప్



రాజన్న సిరిసిల్ల, మే 13: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించడం జరిగింది. ఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం వెళ్లి అనుమతులు తీసుకొని రావడం జరిగిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి కానున్నట్లు తెలిపారు. అలాగే జరుగుతాన్న పరిణామాలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా సూచించారు.

# ఫ్రీగా ఇస్తానంటే తీసుకోకపోవడం మూర్ఖత్వం : డొనాల్డ్ ట్రంప్

న్యూఢిల్లీ, మే 13:కోట్ల రూపాయల ఖరీదు చేసే విమానాన్ని ఉచితంగా ఇస్తానంటే వద్దని చెప్పడం మూర్ఖత్వం అవుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఖతార్ పాలకులు డొనాల్డ్ ట్రంప్‌కు విలాసవంతమైన విమానాన్ని బహుమతిగా ప్రకటించారు. ఆ బహుమతిని స్వీకరించేందుకు ట్రంప్ తన సమ్మతి తెలిపారు. దీనిపై ప్రతి పక్ష డెమోక్రాట్‌లు విమర్శలు చేస్తున్నారు. జాతీయ భద్రతకు ప్రమాదకరం కావచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో విమనాన్ని గిఫ్ట్ అందుకోనుండటంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి బహుమతిని వద్దని చెప్పడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. సోమవారం వైట్‌హౌస్ వద్ద గిఫ్టుకు సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానాలు ఇచ్చారు. ఖరీదైన విమానాన్ని గిఫ్టుగా అందుకోవడం అనేది గొప్ప విషయం గా అభివర్ణించారు. 'వారు ఫ్రీగా జెట్ విమానం ఇస్తుంటే లేదు లేదు. నాకు ఫ్రీగా వద్దు. మీకు 1 బిలియన్ డాలర్లు లేదా 400 మిలియన్ డాలర్లు ఖరీదు కట్టిస్తా అని చెప్పాలా.. అని ప్రశ్నించారు.

ఈ ఖరీదైన గిఫ్ట్ ద్వారా ఖతార్ రాయల్ ఫ్యామిలీ ఏమైనా లబ్ధి పొందనుందా.. భద్రతాపరమైన సమస్యలు తలెత్తవా.. అనే ప్రశ్నలకు ట్రంప్ అలాంటివేం జరగవని జవాబిచ్చారు. తాను ఇలాంటి ఆఫర్‌ను ఎప్పటికీ తిరస్కరించనని, ఉచితంగా ఖరీదైన విమానాన్ని ఇస్తున్నప్పుడు వద్దనడానికి తానేమైనా తెలివి తక్కువ వాడినా..' అని ప్రశ్నించారు. 'అధ్యక్ష కాలం ముగిసిన తర్వాత ఈ విమానాన్ని వ్యక్తిగతంగా వాడుకుంటారా..?' అన్న ఒక విలేకరి ప్రశ్నతో ట్రంప్ ఆగ్రహించారు. విమానాన్ని అధ్యక్ష లైబ్రరీకి ప్రదర్శన కోసం విరాళంగా ఇస్తానని చెప్పారు.

కాగా డొనాల్డ్ ట్రంప్ ఈ వారంలో మధ్యప్రాచ్యంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ఖతార్ పాలక కుటుంబం విలాసవంతమైన 747-8 జంబో జెట్ విమానాన్ని బహుమతిగా ప్రకటించింది. ఆ బహుమతిని స్వీకరించేందుకు ట్రంప్ అంగీకారం తెలిపారు. అధికారులు ఆ విమానానికి అధ్యక్ష విమానం 'ఎయిర్‌ఫోర్స్ వన్'కు తగ్గట్టుగా కొన్ని హంగులు సమకూర్చనున్నారు. ట్రంప్ పదవీ విరమణ చేసేవరకు ఆ విమానాన్ని 'ఎయిర్‌ఫోర్స్ వన్' కు కొత్త వెర్షన్‌గా వాడుకునేలా ప్రణాళికలు చేస్తున్నారు.

అయితే దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ ఈ ఖరీదైన బహుమతిని స్వీకరించడం తోపాటు దాన్ని ఎయిర్‌ఫోర్స్ వన్‌గా వినియోగించాలనుకోవడం జాతీయ భద్రతాపరమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని పలువురు డెమోక్రాట్‌లు విమర్శిస్తున్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరు తెలుగు విద్యార్థులు దుర్మరణం

న్యూఢిల్లీ, మే 13: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భారతీయ విద్యార్థులు దుర్మరణం చెందారు. మృతులను న్యూయార్క్ లోని క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీలో చదువుతున్న మానవ్ పటేల్ (20), సౌరవ్ ప్రభాకర్(23)గా గుర్తించారు. ఈ ఘటనపై న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ సంతాపం వ్యక్తం చేసింది.

పెన్సిల్వేనియాలో మే 10వ తేదీన మానవ్ పటేల్, సౌరవ్ ప్రభాకర్, మరో విద్యార్థి కలిసి కారులో బయటకు వెళ్లినప్పుడు ప్రమాదం జరిగింది. వీరి కారు వంతెనను ఢీకొట్టగా కారు నడుపుతున్న ప్రభాకర్, వెనుక సీటులో కూర్చున్న మానవ్ పటేల్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ముందు సీటులో కూర్చున్న మరో ప్రయాణికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

# ఆరు రోజుల తర్వాత.. శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్‌లో తిరిగి ప్రారంభమైన విమాన కార్యకలాపాలు

న్యూఢిల్లీ, మే 13: జమ్ము కశ్మీర్ లోని శ్రీనగర్ ఎయిర్ పోర్ట్ లో విమాన సర్వీసులు తిరిగి ప్రారంభవయ్యాయి . భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలతో ఉత్తర, వాయువ్య ప్రాంతాల్లో దాదాపు 32 విమానాశ్రయాలను అధికారులు మూసివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సోమవారం ఆయా విమానాశ్రయాలు తిరిగి తెరుచుకున్నాయి. శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్‌ను కూడా అధికారులు నిన్ననే తెరిచినప్పటికీ విమాన కార్యకలాపాలు మాత్రం మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఇవాళ తొలి విమానం ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 827 విమానం ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. దాదాపు ఆరు రోజుల తర్వాత ఈ ఎయిర్‌పోర్ట్‌లో విమాన కార్యకలాపాలు మొదలు కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

32 ఎయిర్‌పోర్టులు రీఓపెన్

భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలతో ఉత్తర, వాయువ్య ప్రాంతాలలో మూసివేసిన 32 ఎయిర్‌పోర్టులను తిరిగి తెరిచినట్టు భారత విమానయాన నియంత్రణ సంస్థ సోమవారం ప్రకటించింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కుదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. శ్రీనగర్, ఛండీగఢ్, అమృత్‌సర్‌లో విమానాల రాకపోకలు ప్రారంభమైనట్టు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) స్పష్టం చేసింది. ప్రయాణికులు విమానాల స్టేటస్ కోసం ఆయా సంస్థల ఎయిర్‌లైన్స్‌లను నేరుగా లేదా వారి వెబ్‌సైట్‌ల ద్వారా వివరాలను తెలుసుకోవాలని ఏఏఐ సూచించింది.

# గోదావరిఖనిలో దర్గా కాలువ కబ్జా.. గ్రీవెన్ సెల్ కు స్థానికుల ఫిర్యాదు

## -పట్టించుకోని రామగుండం కార్పొరేషన్ అధికారులు

కరీంనగర్, మే 13: రామగుండం నగర పాలక సంస్థ పరిధి గోదావరిఖని రమేష్ నగర్ లో ఓ వ్యక్తి దర్జాగా కాలువను కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నాడు. ఇదే విషయమై ఆ కాలనీ ప్రజలు ఈనెల 10న ఆన్లైన్ ద్వారా గ్రీవెన్ సెల్ కు ఫిర్యాదు చేశారు. రమేష్ నగర్ లోని ఇంటి నం.15 2-331 యజమాని గడ్డం జయశంకర్ అనే వ్యక్తి కాలనీలోని కాలువను ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నాడని, కాలువ నీరు పారకుండా పిల్లర్ నిర్మిస్తున్నాడని స్థానికులు ఫొటోలు తీసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.కాలువను ఆక్రమించి పిల్లర్ నిర్మాణం చేపడుతుండగా కాలనీ వాసులంతా వెళ్లి అడగగా మీకు దిక్కున్న చోట చెప్పుకోండని దబాయించాడని, ఈ విషయంలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. పైగా రోడ్డుకు అడ్డుగా ర్యాంపు నిర్మాణం కూడా చేపడుతునారని పేర్కొన్నారు. ఇటీవల రామగుండం నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నా, ఎక్కడైన ఆక్రమణలు జరిగినా నేరుగా కార్యాలయంకు రావల్సిన అవసరం లేదని, ఆన్లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేస్తే తప్పకుండా పరిష్కరి స్తామని ప్రకటన విడుదల చేయగా, స్పందించిన కాలనీ వాసులు ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కానీ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం ఆరోపించారు. కార్యాలయంకు వెళ్లి అడిగితే టౌన్ ప్లానింగ్ సెక్షన్లో అడగాలని తిప్పించుకుంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

## -జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్




హైదరాబాద్, మే 13: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులకు సూచించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ వినతులు స్వీకరించారు. మొత్తం 62 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 40, ట్యాక్స్ సెక్షన్ 6, అడ్మినిస్ట్రేషన్ 3, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎఫ్ఏ విభాగాలకు 2 చొప్పున, ల్యాండ్ అక్విజిషన్, హెల్త్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఫోన్ ఇన్ ద్వారా 5 ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. ఫిర్యాదులను త్వర పరిష్కరించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఆరు జోన్లలో మొత్తం 111 అర్జీలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, వేణుగోపాల్ రెడ్డి, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, నళిని పద్మావతి, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, అడిషనల్ సీసీపీ గంగాధర్, వీరన్న, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో 121 అర్జీలు


ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని అదనపు కలెక్టర్ డాక్టర్ జీ ముకుందరెడ్డి అన్నారు.

# అమెరికాతో నాలుగురోజులు వాణిజ్య చర్చలు.. భారత బృందానికి పీయూష్ గోయెల్ నాయకత్వం

న్యూఢిల్లీ, మే 13: అమెరికా తో వాణిజ్య చర్చల కు భారత్ సిద్ధమైంది. భారత్-అమెరికా దేశాల మధ్య నాలుగు రోజులపాటు ఈ వాణిజ్య చర్చలు జరగనున్నాయి. ఈ చర్చల కోసం భారత ఉన్నతాధికారుల బృందం ఈ నెల 16న వాషింగ్టన్ కు చేరుకోనుంది. ఈ బృందానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ నాయకత్వం వహించనున్నారు.

ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నాలుగురోజులపాటు భారత్-ఆమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగనున్నాయి. ఈ విషయాన్ని భారత వాణిజ్య శాఖ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. అమెరికా పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్‌తో, వాణిజ్య శాఖ కార్యదర్శి హ్వావార్డ్ లూట్నిక్‌తో పీయూష్ గోయెల్ బృందం భేటీ కానుంది. రెండు దేశాలకు చెందిన ముఖ్య ప్రతినిధులు మే 19 నుంచి 22 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

కాగా స్టీల్, అల్యూమినియం సహా భారత వస్తువులపై అమెరికా టారిఫ్‌లు విధించడంతో.. అమెరికాకు చెందిన వివిధ వస్తువులపై ప్రతీకార టారిఫ్‌లు విధించాలని భారత్ నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థకు కూడా తెలియజేసింది.




Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.